మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 25.06.2026 | సంపుటి : 01 | సంచిక : 170 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 25.06.2026 | Volume : 01 | Issue : 170 | Pages : 12 | Cost : 2/- |







# తుంగభద్ర జలాల్లో అన్యాయం

**కర్నాటక అక్రమ ప్రాజెక్టులతో పాలమూరు ఎడారి**

**ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలు కాపాడాలి**

**నీటి వాటాల కోసమే తెలంగాణ పోరాడి గెలిచింది**

**కర్నాటక దురాగతాలను అడ్డుకోకుంటే మళ్లీ పోరాటం తప్పదు**

**సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ**



**హైదరాబాద్,జూన్24 :** తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు. 'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటన్నారు. మిగతాది 2లో...

# సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి

**నిర్లక్ష్యం చేస్తే మార్పు తప్పదని నేతలకుసిఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్!**



**నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం**

**పార్టీకోసం పనిచేయని వారిని వదులుకుంటాం**

**బాధ్యత లేని నాయకులను తప్పించడానికి వెనకాడం**

**సర్‌తో బిజెపి రాజకీయ కుట్రలకు తెరతీస్తోంది**

**జామ్ మీటింగ్‌లో సిఎం రేవంత్ ఘాటు హెచ్చరిక**

**హైదరాబాద్,జూన్24(ఆర్ఎన్ఎ):** ఎస్ఐర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో గురువారం నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. మిగతాది 2లో...



# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట...

**ఒకేసారి ఐదు కేసుల కొట్టివేత**

**2019 నాటి కేసుల నుంచి రేవంత్ రెడ్డికి విముక్తి**

**ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసుల్లో క్లీన్ చిట్**



**హైదరాబాద్,జూన్24 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2019 హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచార సమయంలో ఆయనపై నమోదైన ఐదు కేసులను తెలంగాణ ఉన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. ఈ కేసుల నుంచి తనను విముక్తుడిని చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి దాఖలు చేసిన ఐదు వేర్వేరు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తుది తీర్పును వెలువరించింది. 2లో...

# కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

**రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు**

**కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆగమైన రాష్ట్రం**

**జిల్లా ప్రాజెక్టులపై మంత్రుల నిర్లక్ష్యం**

**సత్తుపల్లి పర్యటనలో కెటిఆర్**




**ఖమ్మం,జూన్24:** రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మిగతాది 2లో...

# తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు..!

**కేంద్ర సర్వీసుల నుంచి సొంత కేడర్‌కు వచ్చిన సీనియర్ ఐఏఎస్**

**ఈ నెల 30న ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావు పదవీ విరమణ**

**కేంద్రంతో సమన్వయం కోసమే రేవంత్ రెడ్డి వ్యూహాత్మక ఎంపిక**

**హైదరాబాద్,జూన్24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియామకం దాదాపు ఖరారైంది. ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్న ఆయనను తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్రం రిలీవ్ చేసింది. ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావు పదవీ కాలం జూన్ 30తో మిగతాది 2లో...



# నేడు తుంగభద్ర ప్రాజెక్టు కొత్త స్పిల్‌వే గేట్ల ప్రారంభోత్సవం

**నేడు ఒకే వేదికపైకి ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంలు**

**రూ. 51 కోట్ల వ్యయంతో ఆరు నెలల్లో గేట్ల నిర్మాణం పూర్తి**

**2024 వరదల్లో గేటు కొట్టుకుపోవడంతో పటిష్ఠ చర్యలు**

**హోస్పేటలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొననున్న నేతలు**


2లో.



# బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే

**ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు**

**ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం**

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం**

**మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల**

**ఖమ్మం,జూన్24:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. మిగతాది 2లో...

# సాయికృష్ణది లాకప్ డెత్

**సిట్ నిర్ధారణ..**
**విజయవాడ కోర్టుకు రిమాండ్ రిపోర్ట్ సమర్పణ**

**సీసీటీవీ ఫుటేజ్ డిలీట్, మృతదేహం మాయం చేశారని వెల్లడి**

**కృష్ణా లంక సీఐ నాగార్జునకు 14 రోజుల రిమాండ్**

**దర్యాప్తునకు సీఐ సహకరించడం లేదని సిట్ ఆరోపణ**



**విజయవాడ జూన్24 :** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ యువకుడు గాదె సాయికృష్ణ అదృశ్యం కేసు కీలక మలుపు తీసుకుంది. ఇది అదృశ్యం కేసు కాదని, పోలీసు కస్టడీలో జరిగిన మరణం (లాకప్ డెత్) అని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి సస్పెండైన కృష్ణలంక సీఐ నాగరాజుకు మిగతాది 2లో...

# ఏపీలో సువర్ణ అధ్యాయం

**జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు**




**రాయలసీమ రతనాలసీమగా మారబోతోంది**

**జొన్నగిరి గోల్డ్ మైన్‌తో ఇక్కడి ప్రజల జీవితాలు మారుతాయి**

**భవిష్యత్‌లో దేశమంతా జొన్నగిరి గురించే మాట్లాడుతుంది**

**శరవేగంగా సీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం**

**గొడ్డలి పార్టీ రాజకీయాలతో అప్రమత్తంగా ఉండాలి**

**కర్నూలు,జూన్24 :** ఏపీలో సువర్ణ అధ్యాయం మొదలైందని.. రాయలసీమ రతనాలసీమగా మారబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం జొన్నగిరిలో గోల్డ్ మైన్స్ ప్లాంట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జొన్నగిరి గోల్డ్ మైన్‌తో ఇక్కడి ప్రజల జీవితాలు మారుతాయన్నారు. 2లో...

# సాయికృష్ణది లాకప్ డెత్

(మొదటి పేజీ తరువాయి)
విజయవాడ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. సిట్ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలను వెల్లడించింది. మే 6న మార్కాపురం నుంచి సాయికృష్ణను అదుపులోకి తీసుకుని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించారని, అక్కడ కస్టడీలో చిత్రహింసల వల్లే అతను మరణించాడని తెలిపింది. తన కొడుకు పోలీస్ స్టేషన్‌లో తీవ్రగాయాలతో, అపస్మారక స్థితిలో కనిపించాడని సాయికృష్ణ తల్లి చెప్పిన విషయాన్ని కూడా సిట్ ప్రస్తావించింది.లాకప్ డెత్‌ను కప్పిపుచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు జరిగాయని సిట్ పేర్కొంది. మే 1 నుంచి జూన్ 1 వరకు పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను ఉద్దేశపూర్వకంగానే డిలీట్ చేశారని నివేదికలో స్పష్టం చేసింది. అంతేకాకుండా, సాయికృష్ణ మృతదేహాన్ని మాయం చేశారని, దాన్ని ఖననం లేదా దహనం చేసేందుకు ప్రయత్నించారని సిట్ తెలిపింది. ఇప్పటికీ మృతదేహం లభ్యం కాలేదని పేర్కొంది. సీఐ నాగరాజు ఉద్దేశపూర్వకంగానే ఆధారాలను నాశనం చేసినట్టు తెలుస్తోందని సిట్ పేర్కొంది.సీఐ నాగరాజు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని, తప్పుదోవ పట్టించే సమాధానాలు ఇస్తున్నారని సిట్ ఆరోపించింది. సాయికృష్ణను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచకుండా అక్రమంగా నిర్బంధించి, హైకోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని కూడా రిపోర్టులో పేర్కొన్నారు. కాగా, నిన్న 5 గంటల సుదీర్ఘ విచారణ అనంతరం సీఐ నాగరాజును సిట్ అధికారులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో నాగరాజును జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా, జులై 8 వరకు రిమాండ్‌కు తరలించారు. కేసు చాలా సంక్లిష్టంగా ఉందని, దర్యాప్తునకు మరింత సమయం అవసరమని సిట్ కోర్టుకు విన్నవించింది. కేసు దర్యాప్తు నేపథ్యంలో, పోలీస్ శాఖ ఇప్పటికే సీఐ నాగరాజును విధుల నుంచి సస్పెండ్ చేసింది.

# సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి
తావులేకుండా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, దేశవ్యాప్తంగా భాజపా రాజకీయ వ్యూహాలను గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే సర్ విషయంలో సీరియస్‌గా లేకపోవడం పట్ల పలువురు ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని ఆగ్రహం చెందారు సర్ పేరిట బీజేపీ కుట్ర చేస్తోందని.. అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోనే ఉంటూ మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. తనకి ఒక నియోజకవర్గం కేటాయిస్తే వెళ్లి పనిచేస్తానని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎమ్మెల్యేలు తీరు మారితే ఒకే అని.. వారం రోజుల్లో తీరు మారకపోతే ఎమ్మెల్యేల స్థానంలో యాక్టివ్‌గా ఉన్న మరోవ్యక్తిని ఇన్‌ఛార్జిగా నియమిస్తామని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వాళ్లు పార్టీకి అవసరం లేదని తేల్చిచెప్పారు. సర్ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. పార్టీలో ఏ పదవిలో ఉన్నా సర్ విషయంలో గ్రౌండ్ లెవల్‌కు వెళ్లి పనిచేయాల్సిందే అని అన్నారు. 'ఎవరెవరు పని చేయడం లేదో నా దగ్గర రిపోర్ట్ ఉంది. పద్ధతి మార్చుకోకపోతే వచ్చే మీటింగ్‌లో పేర్లు చెప్పాల్సి వస్తుంది. పేర్లు చెప్పించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని.. పనిచేయకపోతే ఇన్‌ఛార్జి మంత్రులను కూడా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల నిర్వహణ విషయంలో జరిగిన పరిణామాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తమకు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాద ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరిగే ప్రమాదం ఉందని, ప్రతి అర్హత కలిగిన ఓటు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పని చేయాలని సూచించారు. సర్ పక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. ఈ విషయంలో చాలా మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా తీరు మారాలని సూచించారు. ప్రతి ఓటునూ కాపాడుకోవాలని ఆదేశించారు. లౌకికవాదుల ఓట్ల తొలగింపు కుట్ర జరుగుతోందన్నారు. గద్వాల, మల్కాజిగిరి, భువనగిరి, నిజామాబాద్‌లో వీక్‌గా ఉన్నామని చెప్పారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండడం సబబు కాదని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఓటు హక్కు రాజకీయాల కోసం మాత్రమే కాదని మీనాక్షి నటరాజన్ అన్నారు. జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. మనిషికి ఆక్సిజన్ ఎంత అవసరమో ఓటు హక్కు అంతే అవసరమన్నారు. ఓటు అనేది ప్రతి మనిషికి సోషల్ స్టేటస్ అని చెప్పుకొచ్చారు. ఎంతో కష్టపడితే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఓటు హక్కు వచ్చిందని తెలిపారు. ఓటు హక్కును కాపాడవలసిన బాధ్యత అందరిది అని మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. జూమ్ మీటింగ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

# తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు..!

(మొదటి పేజీ తరువాయి)
ముగియనుండటంతో అదే రోజున సంజయ్ జాజు నూతన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారని అధికారిక వర్గాల సమాచారం.

**జాజు కెరీర్ ట్రాక్ రికార్డ్ ఇదే!**

1992 బ్యాచ్, తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన సంజయ్ జాజు, దాదాపు 13 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు కేంద్ర సర్వీసుల్లో పనిచేశారు. తెలంగాణ కేడర్ అధికారులలో ఇంత ఎక్కువ కాలం కేంద్ర సర్వీసుల్లో పనిచేసిన వారిలో ఆయన ఒకరు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శిగా, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.
ప్రస్తుత సీఎస్ పదవీ విరమణకు సరిగ్గా వారం రోజుల ముందు ఆయనను సొంత కేడర్‌కు పంపుతూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన నియామకం దాదాపు ఖాయమైంది. "తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు సంజయ్ జాజును ఆయన సొంత కేడర్‌కు తిరిగి పంపేందుకు కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది" ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా, నాటి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేశారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం కేంద్రంలో ఆయనకున్న విస్తృత అనుభవం, పరిచయాలేనని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, నిధులు సాధించేందుకు కేంద్ర మంత్రిత్వ శాఖలతో బలమైన సమన్వయం అవసరమని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.
ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, రీజినల్ రింగ్ రోడ్, ప్రతిపాదిత బుల్లెట్ రైలు కారిడార్లు, రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టు, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, ఆర్థిక సహకారం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంలో సంజయ్ జాజుకున్న అనుభవం, అక్కడి పనివిధానంపై ఉన్న అవగాహన తెలంగాణకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి విశ్వసిస్తున్నట్లు సమాచారం.
సీఎస్ పదవి కోసం సీనియర్ అధికారులు జయేష్ రంజన్, వికాస్ రాజ్ వంటి వారి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నప్పటికీ, సుదీర్ఘ సర్వీస్ (2028 మార్చి వరకు), కేంద్రంలో ఉన్న నెట్‌వర్క్‌ను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చివరికి సంజయ్ జాజును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక, ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ కాలం ఈ నెల 30తో ముగియనుంది. వాస్తవానికి 2025 ఆగస్టులోనే పదవీ విరమణ చేయాల్సి ఉన్నా, ఆయనకు రెండు విడతల్లో మొత్తం 10 నెలల పాటు ప్రభుత్వం పదవీ కాలాన్ని పొడిగించిన విషయం తెలిసిందే.

# తుంగభద్ర జలాల్లో అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)
కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే ప్రాంతంలోని రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి , చిక్కాలపర్వి, చిక్కాలమంచి బ్రిడ్జ్-కమ్-బరాజ్‌లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్‌వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారని నిలదీసారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం మీకు తెలియదా? రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ. 85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఇన్టేక్ నిర్మాణాలు 60 శాతం వరకు పూర్తి అయితే మీరు, మీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదా? ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదని నిలదీసారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీరు, మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదన్నారు. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. ఇప్పుడు కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే ఆర్డీఎస్‌తో పాటు తుమ్మిళ్ల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. చివరి దశలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే గ్రావిటీ ద్వారా నారాయణ పేట, కొడంగల్ కు నీళు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా దాన్ని పక్కనబెట్టారు. కమీషన్ల కొడంగల్ లిఫ్ట్ పేరిట భీమా ప్రాజెక్టు ఆయకట్టు రైతుల శాశ్వత ప్రయోజనాలను దెబ్బతీసారు. 16.94 టీఎంసీల కేటాయింపులో సుమారు 7 టీఎంసీలను కొడంగల్ లిఫ్టుకు మళ్లించి రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించే భీమా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట...

(మొదటి పేజీ తరువాయి)
2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. అప్పటి మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తరఫున చురుకుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో, రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడం వంటి ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులను కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, జూన్ 18న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా బుధవారం తీర్పును ప్రకటిస్తూ, ఐదు కేసులను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హైకోర్టు తాజా తీర్పుతో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులకు చట్టపరంగా ముగింపు పలికినట్లయింది.

## బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే

(మొదటి పేజీ తరువాయి)
బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు తుంగభద్ర ప్రాజెక్టు కొత్త స్పిల్‌వే గేట్ల ప్రారంభోత్సవం

**హైదరాబాద్, జూన్ 24:**
ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే కీలకమైన తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త జవసత్వాలు రానున్నాయి. ప్రాజెక్టుకు కొత్తగా అమర్చిన స్పిల్‌వే గేట్లను నేడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా పాల్గొంటారు. మూడు రాష్ట్రాలకు చెందిన కీలక నేతల సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తం రూ. 51 కోట్ల వ్యయంతో 33 కొత్త స్పిల్‌వే గేట్లను ఏర్పాటు చేశారు. 2024 ఆగస్టులో సంభవించిన వరదల సమయంలో ప్రాజెక్టు 19వ నంబర్ గేటు కొట్టుకుపోయింది. ఇది తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఆ సమయంలో సీనియర్ ఇంజనీర్ కన్నయ్య నాయుడు నేతృత్వంలోని సాంకేతిక బృందం తాత్కాలికంగా స్టాప్-లాక్ గేటును ఏర్పాటు చేసి నీటిని నియంత్రించింది. ఈ ఘటన అనంతరం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగి ప్రాజెక్టును పరిశీలించింది. భద్రతా కారణాల దృష్ట్యా పాత గేట్లన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది.ఈ సిఫార్సుల మేరకు ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు సంయుక్తంగా పనులు చేపట్టాయి. యుద్ధప్రాతిపదికన కేవలం ఆరు నెలల వ్యవధిలోనే 33 కొత్త గేట్ల నిర్మాణాన్ని పూర్తి చేశాయి. ఈ కొత్త గేట్ల ఏర్పాటుతో వరదల సమయంలో నీటి ప్రవాహాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని, నీటి వృథాను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.రాయలసీమకు జీవనాడిగా భావించే ఈ ప్రాజెక్టు ద్వారా కుడి ప్రధాన కాలువ కింద కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో సుమారు 1.46 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతోంది. అనేక గ్రామాలకు తాగునీటి అవసరాలు కూడా ఈ ప్రాజెక్టు తీరుస్తోంది. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం నేతలందరూ హోస్పేటలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.

# ఏపీలో సువర్ణ అధ్యాయం

(మొదటి పేజీ తరువాయి)
గతంలో జొన్నగిరిని స్వర్ణగిరిగా పిలిచేవారని.. మన దగ్గర కూడా బంగారం ఉత్పత్తి కాబోతోందని తెలిపారు. భవిష్యత్‌లో దేశమంతా జొన్నగిరి గురించే మాట్లాడుతుందని వెల్లడించారు. ఒకప్పుడు కెజిఎఫ్... ఇప్పుడు జెజిఎఫ్ అని ముఖ్యమంత్రి అన్నారు. చమురు తర్వాత దేశంలో ఎక్కువ దిగుమతి అయ్యేది బంగారమే అని తెలిపారు. రాయలసీమలో సిరులు పండించేందుకు శరవేగంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ప్రస్తుతం 400 కిలోల సామర్థ్యంతో బంగారం ఉత్పత్తి అవుతుందని, భవిష్యత్‌లో 1000 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు వెల్లడించారు. రెండో యూనిట్‌తో కలిపి 50 టన్నుల బంగారం ఉత్పత్తి అవుతుందన్నారు. ఇప్పటికే 800 మందికి ఉద్యోగాలు లభించాయని.. త్వరలో మరో 1500 మందికి ఉపాధి లభించనుందన్నారు. భవిష్యత్‌లో 5 వేల మందికి స్వర్ణగిరి గోల్డ్ మైన్స్‌లో ఉపాధి లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. గోల్డ్ మైనింగ్‌తో జొన్నగిరిలో పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టామని అన్నారు.రాయలసీమను రతనాల సీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతాన్ని గతంలో సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి నాలుగో రాజధాని ఇది. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా? వందల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. అశోకుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చాటి చెబుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను కాపాడాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన నిర్ణయంతో రాయలసీమ ప్రాంతానికి ప్రాణం పోశాం అని అన్నారు. ఇప్పటికి 400 కిలోల సామర్థ్యంతో ప్రారంభమైంది. భవిష్యత్తులో వెయ్యి కిలోలకు చేరుతుంది. ఇప్పటికే 800 ఉద్యోగాలు వచ్చాయి. త్వరలో 1500 మందికి ఉపాధి కల్పిస్తాం. భవిష్యత్తులో 5వేల మందికి ఈ గోల్డ్ మైన్స్‌లో ఉపాధి దొరుకుతుంది. కులమతాల పేరుతో గొడ్డలి పార్టీ విషం చిమ్ముతోందన్నారు. నేరాలు, ఘోరాలు చేసి రాజకీయ రంగు పులుముతున్నారన్ని ÷ర్ అయ్యారు. రప్పా రప్పా రాజకీయం తప్ప గొడ్డలి పార్టీ చేసిందేమీలేదన్నారు. మళ్లీ వస్తాం.. గొడ్డలితో రప్పా రప్పా ఆడిస్తామంటున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాలిటీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇదే ఖమ్మం జిల్లాకు, కొత్త గూడెం జిల్లాకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరిలోని నీటిని ఒడిసిపట్టి మొత్తం సస్యశ్యామలం కావాలి.. ఖమ్మం జిల్లా రూపు రేఖలను మార్చాలనే ప్రయత్నం కేసీఆర్ బలంగా చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు జల యజ్ఞంలో భాగంగా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ అనే రెండు ప్రాజెక్టులకు రాళ్లు వేసి పోయారు. కానీ చేసింది పెద్దగా ఏం లేదు. కానీ కేసీఆర్ ఎవరో సంబంధం లేని నాయకుల పేర్లు ఎందుకని ఆలోచన చేసి మీ జిల్లా మొత్తం తెలంగాణకు ఆరాధ్య దైవమైన భద్రాద్రి సీతారామ స్వామి వారి పేరు మీద సీతారామ ప్రాజెక్టు అని పెట్టి మన జిల్లాకు 7 లక్షల ఎకరాలకు.. కొత్తగా నాలుగురన్నర లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు.. ఎన్ఎస్‌పీల కింద కాలువల కింద ఉండే వ్యవసాయాన్ని స్థిరీకరించడానికి 2.50 లక్షల ఎకరాలకు మొత్తంగా 7 లక్షల ఎకరాలకు సాగునీరందించే బృహత్తర యజ్ఞానికి శ్రీకారం చుట్టారు.అంటే 80 శాతం నిధులు మనం ఇప్పటికే ఖర్చు పెట్టాం. మరి ఈ రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా మొత్తం కాంగ్రెస్‌కే గెలుపు అందించిన తర్వాత వాళ్లు మనకేం ఇచ్చారు.. ఇవాళ ఖమ్మం జిల్లా రైతులు ఆలోచన చేయాలి. జిల్లా నుంచి ఉపముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి, రెవెన్యూ మంత్రి.. ముగ్గురు మంత్రులున్నారు. పవర్‌ఫుల్ పోర్ట్‌పోలియోల్లో ఉన్నారు.. పవర్ అంతా ఖమ్మం జిల్లాలోనే ఉందట. కానీ ఖమ్మం జిల్లా ప్రజలకు ఏం ఒరిగింది.

# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 10 మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగింత



**ఆర్మూర్ టౌన్ జూన్ 24(ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 10 మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బుధవారం బాధితులకు అప్పగించారు. వీటిలో మూడు మొబైల్ ఫోన్లు సంవత్సరం క్రితం పోయినవి కాగా, మరో ఏడు ఫోన్లు గత ఐదు నెలల వ్యవధిలో పోగొట్టుకున్నవిగా గుర్తించారు. బాధితులు వంశి, సాయినాథ్, నందకిషోర్, బండ్ల విశాల్, తలారి నితిన్, పూర్ కీర్తన్, శ్రావణి, దాసరి ప్రశాంత్, గోల్లపల్లి సుధారాణి, అనంతరావులకు వారి మొబైల్ ఫోన్లను పోలీసులు అప్పగించారు.

# ములసాలలో శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 24:** పెద్దపల్లి మండలం ములసాల గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన గ్రామదేవతలను దర్శించుకుని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాసరి మనోహర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ప్రజల ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలే తనకు ఎల్లప్పుడూ బలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూపాక వెంకటేష్, శ్వేత, మాజీ ఎంపీటీసీ మందల రాంరెడ్డి, సరోజన, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు కోరే విజయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చందనాపూర్ గ్రామంలో చెత్త మురుగునీటి వల్ల పెరుగుతున్న సమస్యలు.

- పట్టించుకోని గ్రామ సర్పంచ్.




**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.** రామగిరి మండలం చందనా పూర్ గ్రామంలో చెత్త మురుగునీటి వల్ల సమస్యలు పెరుగుతున్నాయని గ్రామ చందనాపూర్ సర్పంచ్ పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు గ్రామాల్లో చెత్తను సరైన విధంగా నిర్వహించకపోవడం మరుగు నీటిని ఎక్కడపడితే అక్కడ వదిలేయడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటున్నారు మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు చెత్తకుప్పల నుంచి వచ్చే వాసన ప్రజల ఆరోగ్యం పై పడి ప్రభావం చూపుతుంది చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయడం వలన పశువులు ప్లాస్టిక్ వ్యర్థాలను తిని అనారోగ్యానికి గురవుతున్నాయి అని అంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీటి కాలువలను శుభ్రం చేయించి చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని ప్రజలు అంటున్నారు లేనిపక్షంలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని అంటున్నారు

# శివానగర్ జెడ్పీహెచ్ఎస్‌లో అదనపు తరగతి గదుల ప్రారంభం

- న్యూలాండ్ పరిశ్రమ సౌజన్యంతో రూ.60 లక్షలతో నిర్మాణం
- భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**జిన్నారం, జూన్ 24 (ప్రజా వాణి):** జిన్నారం మున్సిపల్ పరిధిలోని శివానగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో న్యూలాండ్ పరిశ్రమ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల కింద రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా నాణ్యమైన విద్య అందించవచ్చని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి పరిశ్రమలు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. నూతన తరగతి గదులు విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, న్యూలాండ్ పరిశ్రమ హెచ్ఆర్ డి.వి.రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కొత్త తరగతి గదుల ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 30 రోజులలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో టామ్ టామ్ నిర్వహించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి తమ వివరాలను సక్రమంగా అందించాలని కోరారు. అన్‌మ్యాప్డ్ ఓటర్లు నిర్దేశించిన 11 ధ్రువ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన ఎక్కువ శాతం అనామలీలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. అవసరమైన పత్రాలు సమర్పించిన వారికి తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిష్కారం చేయనున్నట్లు అన్నారు. రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) వివరాలను వెంటనే అందజేయాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రతి బీఎల్ఏ తమ రాజకీయ పార్టీ జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమం కోసం జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి సమస్యలు, సందేహాలను వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన చోట్ల బీఎల్‌వోలకు సహాయక సిబ్బందిని కూడా నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, బి. జసవంత్, లింగనబోయిన సతీష్ బాబు, మంకన రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు ఎస్. నవీన్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం పదిలం...

- వచ్చేది మళ్లీ గులాబీ రాజ్యమే
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు విచ్చేసిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు (కేటీఆర్) కి ఖమ్మం జిల్లా ప్రజల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) నాయకత్వంలోనే తెలంగాణ సమాజానికి శ్రీరామరక్ష అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, చావు నోట్లోకి వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ఆయన కష్టం వల్లే నేడు తెలంగాణ సస్యశ్యామలమైందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో జరిగిన అద్భుత ప్రగతి అంతా కేసీఆర్ దూరదృష్టి వల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. రాబోయే తరాల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే ఇలాంటి ఉత్తమ నాయకుడిని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గతంలో ప్రజలు చేసిన చిన్న పొరపాటును సరిదిద్దుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అప్పుడే తీవ్ర వ్యతిరేకత మొదలైందని పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల కాలపరిమితిలో ఇప్పటికే రెండున్నర సంవత్సరాలు గడిచిపోయాయి. మిగిలిన కాలం కూడా త్వరలోనే ముగుస్తుంది. రాబోయే రెండేళ్లలో (2027, 2028 సంవత్సరాలు) ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కావడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు. అప్పటివరకు ప్రజలు ఓపిక పట్టాలని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి, ఖమ్మం కోటపై మళ్లీ గులాబీ జెండాను ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నో పార్టీలకు అవకాశమిచ్చిన ఖమ్మం జిల్లా ప్రజలు, ఈసారి జిల్లాకు ఎంతో చేసిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ మద్దతుగా నిలవాలని, సత్తుపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండాను రెపరెపలాడించాలని ఆయన కోరారు.

# గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి:** జిల్లాలో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణం, మౌళిక వసతులు, నిర్మాణ పనులు, యంత్రాల ఏర్పాట్లపై సంబంధిత ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విశేష అనుభవం కలిగిన గోద్రెజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం రైతాంగానికి ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఫ్యాక్టరీతో పాటు ఆధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని తెలిపారు. దీంతో రైతులు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన సాంకేతిక అంశాలు, సందేహాలు, సమస్యలకు నిపుణుల సలహాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత వంటి సవాళ్లను తట్టుకుని నిలబడగలిగే పంటల్లో ఆయిల్ పామ్ ముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో ప్రారంభ మూడు సంవత్సరాల వరకు మిర్చి, మొక్కజొన్న, వరి వంటి అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్‌లో స్థిరమైన డిమాండ్ కలిగిన లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో దీర్ఘకాలికంగా మంచి ఆదాయం అందించే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని తెలిపారు. గోద్రేజ్ ఫ్యాక్టరీ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే రైతులు పండించిన ఆయిల్ పామ్ గెలలను సమీపంలోనే విక్రయించే అవకాశం లభిస్తుందని, రవాణా వ్యయాలు తగ్గడంతో పాటు రైతులకు మరింత లాభం చేకూరుతుందని చెప్పారు. ఫ్యాక్టరీ వద్దకు అవసరమైన రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్, ఇతర మౌళిక సదుపాయాలు సకాలంలో అందుబాటులోకి వచ్చేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ జిల్లాలో వ్యవసాయ ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి నాంది పలుకుతుందని, జిల్లా రైతాంగానికి ఉపాధి, ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా జిల్లా పరిపాలన తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ప్రాజెక్ట్ డీజీఎం, గ్రామ సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారం పొందిన నంగునూరు ఉన్నత పాఠశాల






**ప్రజావాణి, నంగునూరు, జూన్ 24:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని ఎంపికైంది. పారిశుద్ధ్యం, వ్యర్థ జలాల నిర్వహణ, నీటి సంరక్షణ, ఎనర్జీ సామర్థ్యం, పాఠశాల పచ్చదనం తదితర అంశాలలో జాతీయస్థాయి పరిశీలనా బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రేటింగ్ ఇచ్చాయి. స్వచ్ఛ విద్యాలయ రేటింగులో 92.8 స్కోర్ సాధించి జాతీయస్థాయిలో 31 వ ర్యాంకు సాధించింది. రాష్ట్రం నుంచి పది పాఠశాలలను జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక చేయగా వీటిలో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థానం పొందడం విశేషం. ఉమ్మడి మెదక్ జిల్లా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒక్కటి మాత్రమే ఎంపికవడం గమనార్హం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి తమ పాఠశాల ఎంపిక కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ...!

- పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం.
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.
- అర్హతలు ఉన్న వారికే 120 జతల జీవాల పంపిణీ.





**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -24 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి..కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు. నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు వరంగా ఇందిరమ్మ చీరలు

- ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ( ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ లో చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీకి రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నాసిరకం చీరలు ఇచ్చి మహిళల గౌరవాన్ని తగ్గించారని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత నాణ్యమైన, చేనేత కార్మికులు రూపొందించిన చేనేత వస్త్రాలను 'ఇందిరమ్మ సారె'గా అందిస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు. సోనియా గాంధీ ఆశయాల స్ఫూర్తితో మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక విప్లవాత్మక పథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు. ప్రతి ఆడబిడ్డకు ఈ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తాము నిరంతరం శ్రమిస్తామని భరోసా ఇచ్చారు. మహిళల ఆర్థిక సాధికారతే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన మహిళలంతా ఇందిరమ్మ చీరలు తీసుకోవాలని కోరారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, అలుగుల అనీల్ కుమార్, కాటేపల్లి విజయ్ కుమార్ కుశంగళ సతీష్, సత్యనారాయణ చారీ, త్రైసీన్, బచ్చ రాము, బొడగే మల్లేష్, నామొజు నరేష్, వెంకటేష్ సేటు, గట్టు ఇందిరా, తుప్రాన్ అనిత, జనగామ విజయ, జి. రేణుక, తదితరులు పాల్గొన్నారు

# ఆర్మూర్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

- సీపీఎం డిమాండ్



**ఆర్మూర్ టౌన్, జూన్ 24 (ప్రజావాణి):** ఆర్మూర్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్మూర్ బాయ్స్ హైస్కూల్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తే ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. డొంకేశ్వర్‌లో ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థులు అక్కడికి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. పాఠశాల వద్ద తగినంత స్థలం ఉండటంతో పాటు అవసరమైతే సమీపంలోని మినీ స్టేడియం మైదానాన్ని కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. 'మా ఊరు--మా బడి' పథకం కింద మంజూరైన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో తరగతి గదుల మరమ్మతులు, ఫ్లోరింగ్, తలుపులు, కిటికీల ఏర్పాటు పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు తగిన సంఖ్యలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిధులు కేటాయించి టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు తాత్కాలిక షెడ్డు కింద వంట చేయాల్సి వస్తోందని, వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల శాశ్వత వంటగది నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రహరీ గోడ తక్కువ ఎత్తులో ఉండటంతో దొంగలు లోనికి ప్రవేశించి ఫర్నిచర్, కిటికీలు, తలుపులు, క్రీడా సామగ్రిని ఎత్తుకెళ్తున్నారని, ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని కోరారు. ప్రస్తుతం పాఠశాలలో 376 మంది విద్యార్థులు ఉండగా, కొత్తగా మరో 70 మంది చేరారని తెలిపారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ముగ్గురు అటెండర్లు అవసరముండగా ఒక్కరే పనిచేస్తున్నారని, మిగిలిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎం ఆర్మూర్ పట్టణ కార్యదర్శి కూతాడి ఎల్లయ్య మాట్లాడుతూ, ఈ పాఠశాలలో చదివిన అనేక మంది ఉన్నత పదవులు సాధించారని గుర్తు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, దాంతో విద్యార్థుల చేరికలు పెరిగి పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు టీ. భూమన్న, భామనుల రవి, ఓంకార్ సూరి తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాల స్థాపనలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే

- బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి చిలుకానగర్ హరిహర క్షేత్రం శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన కోటిలింగాల స్థాపన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొని, కోటిలింగాల స్థాపన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. భక్తుల ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం...

- తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24** బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అడ్డగూడూర్ మండలం రేపాక గ్రామ శివారులో గల ఇండిస్ట్రియల్ పార్క్ నిర్మాణం కోసం 10మంది రైతులకు ఎకరానికి 12 లక్షలు చొప్పున ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా రైతులకు చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, రైతుల ప్రయోజనాలను కాపాడటమే తమ ముఖ్య ఉద్దేశమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ స్పష్టం చేశారు. డి రేపాక గ్రామ రైతుల భూములకు సంబంధించిన పరిహారం విషయంలో ప్రత్యేక చొరవ తీసు కున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నిర్ణయించిన రేటు ప్రకారం ఎకరాకు కేవలం రూ. 6 లక్షలు మాత్రమే ఇచ్చే అవకాశం ఉండేదన్నారు. అయితే, దశాబ్దాలుగా వ్యవసాయంపైనే ఆధార పడి జీవిస్తున్న రైతుల పరిస్థితిని వివరించడానికి తాను స్వయంగా జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యానని పేర్కొన్నారు. రైతుల జీవనో పాధిని దృష్టిలో ఉంచుకుని, నిర్ణయించిన రూ. 6 లక్షలకు తోడుగా మరో రూ. 6 లక్షలు కలిపి అందించాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇందుకు అంగీకరించిన కలెక్టర్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులతో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి, ఈ ప్రక్రియను వేగవంతం చేసినందుకు స్థానిక ఆర్డీఓకు, అలాగే ఇందుకు పూర్తిగా సహకరించిన మోత్కుర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డికి, సర్పంచ్‌కు, గ్రామ రైతులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, తహసీల్దార్ ఎ. శేషగిరి రావు, డిప్యూటీ తహసీల్దార్ నరసింహ రావు, నగేష్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాదవి జీపిఓ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపొద్దు...

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పిలుపు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24** ఫాదర్స్ డేకు సంబంధించి సామాజిక మధ్యమాలలో శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేయడం కాదు. నేటి సమాజంలో బంధాలకు బంధుత్వాలకు సంబంధాలను కలిపి మనకు పరిచయాలను రుచి చూపించిన తల్లి దండ్రులకు విలువలను మర్యాదలను ఇవ్వకుండా వాళ్లతో మాకేంటి అనే ప్రజలకు టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ఒక ప్రత్యేక విజ్ఞప్తిని చేశారు. చాలా మంది సోషల్ మీడియా వేదికల ద్వారా తమ తండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో అనేక మంది తల్లి దండ్రులు వృద్ధా అశ్రమాలలో ఒంటరి జీవితాన్ని గడుపు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుంచి తమ పిల్లలను ప్రేమగా పెంచి, చదివించి, ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వారి వృద్ధాప్యంలో నిర్లక్ష్యంగా అనాధ శరణాలయంలో వదిలేయడం బాధాకరమని పేర్కొన్నారు. జీవిత చరమాంకంలో తమ పిల్లలు, మనవలు-మనవరాళ్లతో కలిసి ఆనందంగా గడపాలని ప్రతి తల్లిదండ్రి కోరుకుంటారని తెలిపారు. ఫాదర్స్ డే వంటి కార్య క్రమాలలో కాకుండా నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను గౌరవించి, ప్రేమతో చూసు కోవాలని, సాధ్యమైనంత వరకు వారిని ఆనధ వృద్ధాశ్రమాలకు పంప కుండా కుటుంబ సభ్యులతో కలిసి ఉండేలా ఉంచాలని గుండు ముత్తయ్య గౌడ్ జిల్లా, మండల, గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వాస్కులర్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- యశోద హాస్పిటల్ సీనియర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి,జూన్ 24** కాళ్ల నొప్పులు కేవలం మోకాళ్ల నొప్పులు లేదా నరాల బలహీనత అని భావించి నిర్లక్ష్యం చేయడం ప్రాణాపాయానికి దారితీయవచ్చునని, కాళ్లకు రక్త ప్రసరణ తగ్గే వాస్కులర్ డిసీజ్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ హెచ్చరించారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన యాంపుటేషన్ ఫ్రీ ఇండియా ప్రచారంలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఛాతీ నొప్పిని గుండె సమస్యగా ఎలాగైతే గుర్తిస్తారో, అలాగే కాళ్లలో తీవ్రమైన నొప్పి, నడిచినప్పుడు కాళ్లు బిగుతుగా మారడం, చర్మం రంగు మారడం, కాళ్ల వాపులు లేదా వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే అది రక్తనాళాల సమస్య కావచ్చని గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన వారు, ధూమపానం చేసేవారు, మద్యం అలవాటు ఉన్నవారు, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు మరియు ఎక్కువ సేపు కదలకుండా కూర్చుని పనిచేసే వారు వాస్కులర్ వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువని ఆయన వివరించారు. వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే 80 నుండి 90 శాతం వరకు మందుల ద్వారానే నయం చేయవచ్చు. సమస్య తీవ్రమైతే శస్త్రచికిత్స అవసరమవుతుంది, కానీ సకాలంలో చికిత్స పొందితే కాలును తొలగించాల్సిన పరిస్థితిని పూర్తిగా నివారించవచ్చని, అకస్మాత్తుగా కాళ్లలో తీవ్రమైన నొప్పి వచ్చినప్పుడు 24 గంటల లోపు స్పందించి సరైన చికిత్స అందితే, రక్తనాళాల్లోని గడ్డలను కరిగించి కాలును కాపాడుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఏదైనా సమస్య ఉన్నప్పుడు స్థానిక వైద్యులను సంప్రదించి, పరిస్థితి తీవ్రతను బట్టి వెంటనే వాస్కులర్ నిపుణులను సంప్రదించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలోని రోగుల కోసం యశోద హాస్పిటల్‌లో ప్రత్యేక అపాయింట్‌మెంట్ సౌకర్యం అందుబాటులో ఉందని, ఈ అవగాహన సదస్సు ద్వారా జిల్లాలో యాంపుటేషన్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని డాక్టర్ ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ ప్రభాకర్ తోపాటు యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది లక్ష్మణ్ లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# మంథనిలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





**మంథని నియోజకవర్గం, జూన్ 24, ప్రజావాణి:** మంథనిలోని రిషిత ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. గంజాయి, మద్యం, ధూమపానం వంటి వ్యసనాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. క్రీడలు, విద్య, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని, మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్సై మల్లయ్యతో పాటు పలు పాఠశాలలు, గురుకుల కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలపై కఠిన చర్యలు

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని నియోజక వర్గం, జూన్ -24 ప్రజావాణి:**ప్రభుత్వ భూముల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలు, భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పోతారం, మైదంబండ గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలపై సమగ్ర విచారణ నిర్వహించినట్లు తెలిపారు.విచారణలో భాగంగా రెవెన్యూ రికార్డులు,క్షేత్రస్థాయి పరిశీలన,సంబంధిత అధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించగా పోతారం గ్రామంలోని సర్వే నెం.59లో 19 ఎకరాలు 01 గుంటల భూమి, మైదంబండ గ్రామంలోని సర్వే నెం.113లో 11 ఎకరాలు 02 గుంటల భూమి ప్రభుత్వ భూములుగా నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు.సంబంధిత వ్యక్తులు సదరు భూములను ఎప్పుడూ సాగు చేయలేదని, భూములు వారి భౌతిక స్వాధీనంలో కూడా లేవని విచారణలో తేలిన నేపథ్యంలో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలను రద్దు చేసినట్లు తెలిపారు.తదనుగుణంగా సంబంధిత భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని నోషనల్ ఖాతాలో నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వ్యక్తులపై, ప్రభుత్వ భూములపై అక్రమ హక్కులు పొందేందుకు సహకరించిన మిషన్ భగీరథ మంథని సబ్ డివిజన్ హెల్పర్ గుజ్జుల శ్రీధర్ , మంథని ముత్తారం ఎంపిడిఓ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ పాదాల సతీష్, ముత్తారం నరేగా ఫీల్డ్ అసిస్టెంట్ ధూమల శ్రవణ్ వారిపై, అలాగే ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు



**మంథని నియోజక వర్గం, జూన్ 24, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి లో ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికను బుధవారం తొలగించారు.పూడికతీత పనులను మునిసిపాలిటీ సిబ్బంది పర్యవేక్షించారు. వర్షాకాలం వరద నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా పూడికను జెసిబి తో తొలగించినట్లు మునిసిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. భారీ వర్షాలు కురియకముందే ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పూడిక తీయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ నాయకుడు నట్టేసైదయ్యకు పరామర్శ

● నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 24**గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న కలమలచెరువు ఉమ్మడి గ్రామపంచాయతీ గంగా నగరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నట్టే సైదయ్యకు హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ఈరోజు పరామర్శించారు ఇటీవల కాలంలో బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ ముగించుకొని ఇంటికి వస్తున్న నట్టే సైదయ్యకు రాయినిగూడెం సమీపంలో ఉన్న భానుచందర్ అనే రైస్ మిల్లు రేకులు కాళ్ళ మీద పడి రెండు కాళ్లు విరగడం జరిగింది సూర్యాపేటలో జిల్లా కేంద్రంలో ఉన్న అమ్మ హాస్పిటల్ లో నట్టే సైదయ్యకు రెండు కాళ్లకు సర్జరీ చేయడం వల్ల హాస్పటల్ నుంచి డిశ్చార్జి అయ్యి ఇంటికి వచ్చిన నట్టే సైదయ్యను హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి సారథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటికి చేరి పరామర్శించడం జరిగింది . సైదయ్యను వారి కుటుంబ సభ్యులను మనోధైర్యం కల్పించి నట్టే సైదయ్యను అన్ని విధాలుగా బిఆర్ఎస్ పార్టీ కాపాడుకుంటుందని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన సహాయ సహకారాలు ఉంటదని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు మున్సిపల్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి సీనియర్ నాయకులు కేఎల్ఎన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి అన్నపురెడ్డి నారాయణరెడ్డి మాజీ ఎంపీపీ చనబోయిన సైదులు పిచ్చిరెడ్డి గుర్రం మార్కండేయ భరత్ సుందర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజన్న అనుబంధ శిరోల్ ఆలయంలో ఘనంగా కళ్యాణ మహోత్సవం...

● భక్తుల రద్దీతో కళకళలాదిన ఆలయ ప్రాంగణం.

● శివనామస్మరణలు, గోవింద నామసంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.





**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -24 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన మహబూబాబాద్ జిల్లా మండలం సిరోల్ శ్రీ శివాలయం మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో శ్రీ శివపార్వతుల కల్యాణం, అలివేలు మంగ--పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు,హోమాలు, కల్యాణోత్సవ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అనుబంధ ఆలయాల పర్యవేక్షకులు జీ. శ్రీనివాస్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ సూగురి సురేష్, ఆలయ సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. కల్యాణ మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించు కుని ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం, త్రాగునీటి సౌకర్యం, నీడ టెంట్లు, పారిశుధ్య ఏర్పాట్లు కల్పించడంతో పాటు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడగా, శివనామస్మరణలు, గోవింద నామసంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు:

● బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లె సదానందం






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 24:**రైతుల సమస్యలను విస్మరించి వారిని ఆదుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతు వ్యతిరేక విధానాలకు త్వరలోనే ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు.రైతు సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు, రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లె సదానందం మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక అనేక ఆంక్షలు విధించి రైతులను మోసం చేసిందని విమర్శించారు. ప్రతి పంటకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం 36 రకాల సన్న వరిలో కేవలం 7 రకాలకే బోనస్ పరిమితం చేయడం దారుణమన్నారు. అన్ని 36 రకాల సన్న వరిధాన్యాలకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.-పెద్దపల్లి జిల్లాలో అధికంగా సాగు చేస్తున్న 1224 రకం సన్న వరిధాన్యాన్ని కూడా బోనస్ జాబితాలో చేర్చాలని కోరారు. రైతు భరోసా పథకాన్ని రెండు ఎకరాలకే పరిమితం చేయడం అన్యాయమన్నారు. ప్రస్తుతం ఇస్తున్న ఎకరానికి రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని రూ.15 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఉత్పత్తి వ్యయంపై కనీసం 50 శాతం లాభం వచ్చేలా మద్దతు ధర ప్రకటిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. తరుగు, హమాలీ, లోడింగ్ చార్జీల పేరుతో రైతులను దోచుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదుసార్లు రైతు భరోసా నిధులు విడుదల చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు మూడుసార్లు మాత్రమే చెల్లించడం రైతులను మోసం చేయడమేనన్నారు.రైతు భీమా ప్రీమియంను ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో ఎల్ఐసీ క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ నిలిచిపోయిందని, దీంతో మరణించిన రైతుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు సంక్షేమాన్ని విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డట్టేనని హెచ్చరించారు.ప్రభుత్వం మొండి వైఖరిని వీడి రైతులకు రావాల్సిన అన్ని బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిలవేరు ఓదెలు, భూషణ్ వెంకట్,శ్రీనివాస్ గౌడ్,ఎర్రోళ్ల రాములు,కొమ్ము తిరుపతి, శనిగరపు రమేష్,గర్రెపల్లి నారాయణస్వామి, కంకణాల జ్యోతిబాసు,మోర మనోహర్,రాజేంద్ర ప్రసాద్, కోమెరిశెట్టి రమేష్, ప్రమోద్, ముస్త్యాల సంతోష్, ఫహీమ్, ఉనుగొండ తిరుపతి, కోళ్ల సుధాకర్, బండ కరుణాకర్, జెట్టి రాజు, నక్క శ్రీనివాస్, గొట్టాముక్కుల శ్రీనివాస్, మంథని కృష్ణ, విజయ్,కావేటి రాజగోపాల్,యాలంకి రాజు,సదయ్య, ఇరుగురాల బాను చందర్, కొప్పుల శ్రీనివాస్, బొల్లం అనిల్, పెరక పల్లవి, నూనేటి వెంకటేష్, మిట్టపల్లి వెంకటేశం, మల్లారెడ్డి, మేరుగు శ్రీనివాస్, బొంకురి సాగర్, కూడిక్యాల నితిన్, గండు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరం అంగడి వ్యాపారమైంది...?

■ 'అడ్మిషన్' నుంచి 'టీసీ' దాకా ఫీజుల మోత.

■ ప్రశ్నించని తల్లిదండ్రులే కార్పొరేట్ శక్తులకు పెట్టుబడులు..?

■ బడి రంగుల వెనుక 'గుర్తింపు'ల గుట్టు.. 'అర్హత'ల రట్టు..?

■ పసిప్రాయంలోనే ర్యాంకుల రాక్షసత్వం.. నలిగిపోతున్న బాల్యం.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24** విద్యే సకల గుణ ప్రధానం.. విద్యే దేశ ప్రగతికి మూల స్తంభం. కానీ , నేడు ఆ అక్షర దేవాలయం లాభార్జనే ధ్యేయంగా సాగే కార్పొరేట్ సామ్రాజ్యంగా రూపాంతరం చెందుతోందిపవిత్రమైన విద్యాబోధన కాస్తా పక్క దారి పట్టి,'ఫీజుల వేట'గా మారుతుండటం వర్తమాన సామాజిక ముఖచిత్రంలో అత్యంత ఆందోళనకరమైన పరిణామం. అడ్మిషన్ నాటి అక్షరాభ్యాసం నుండి టీసీ తీసుకునే నిష్క్రమణ వరకు..ప్రతి దశలోనూ తల్లి దండ్రుల పై సాగుతున్న ఆర్థిక శోషణం అక్షరాలా విద్యా వ్యాపారానికి నిలువుటద్దం పడుతోంది. పిల్లల ఉజ్వల భవిష్యత్తుపై తల్లిదండ్రులు పెంచుకున్న ఆశలే పెట్టుబడిగా..కొన్ని శక్తులు కోట్లాది రూపాయల ఆదాయ మార్గాలను సృష్టించుకోవడం సామాజిక వైపరీత్యం.

సేవ ముసుగులో వాణిజ్య రూపం...!

జ్ఞానాన్ని పంచాల్సిన విద్యాలయాలు , నేడు సరి కొత్త వాణిజ్య కేంద్రాలుగా అవతరించాయన్న విమర్శలు ముమ్మాటికీ నిజం. అడ్మిషన్ ఫీజుల పేరిట మొదలయ్యే వసూళ్ల పర్వం.. యూనిఫాంలు , బూట్లు , గుర్తింపు కార్డులు , పాఠ్య పుస్తకాలు , ప్రత్యేక తరగతులు , రవాణా చార్జీలు , చివరకు వార్షికోత్సవాల పేరిట అడ్డూ అదుపూ లేకుండా సాగు తోంది. ఇందులో అత్యంత విచారకరమైన అంశం ఏమిటంటే..ఈ వస్తువులన్నీ సదరు విద్యా సంస్థల్లోనే కొనుగోలు చేయాలంటూ యాజమాన్యాలు జారీ చేసే 'హుకుం'. బయట మార్కెట్‌లో లభించే నాణ్య మైన వస్తువుల కంటే , పాఠశాల ప్రాంగణాల్లో విక్రయించే వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా నిలదీసే దిక్కులేదు. విద్యా సంస్థల ఈ గుత్తాధిపత్య ధోరణి వెనుక దాగున్న కమిషన్ల లొసుగులను ప్రశ్నించే ధైర్యం సమాజంలో కొరవడటం శోచనీయం.భవనాల ఆడంబరం చూసి భ్రమ పడకండి..బోధనలో నాణ్యతను ,ఉపాధ్యాయుల అర్హతను నిలదీయండి. బోర్డుల హంగామా.. మౌలిక వసతులు శూన్యం..!లక్షల రూపాయల ఫీజులను చెల్లిస్తున్న తల్లిదండ్రులు , తాము ఎంచుకున్న విద్యా సంస్థకు కనీస ప్రభుత్వ అనుమతులు , చట్ట బద్ధమైన గుర్తింపు ఉన్నాయా అని ఆరా తీసే తీరిక లేకుండా పోయింది. ?

భ్రమల ప్రచారం...

ఒలింపియాడ్ , ఐఐటీ ఫౌండేషన్ , సైనిక్ కోచింగ్ అంటూ రంగుల రంగుల ప్రకటనలతో ఆకర్షించే సంస్థల్లో..వాటికి తగిన మౌలిక వసతులు గానీ , అర్హులైన బోధనా సిబ్బంది గానీ ఉన్నారా లేదా అనేది శూన్యం. ?

బోధనా నాణ్యత...

ఉపాధ్యాయ వృత్తికి కావలసిన కనీస విద్యార్హతలు , అనుభవం లేని తక్కువ వేతన సిబ్బందితో విద్యాబోధన సాగిస్తూ , విద్యా ప్రమాణాలను అధం పాతాళానికి తొక్కు తున్నారు.

శైశవంలోనే ఒత్తిడి...

మోయలేని పుస్తకాల రద్దు..! ?అసలు సిసలైన బాల్యాన్ని ఆస్వాదించాల్సిన వయసులో, చిన్నారుల వీపుల పై మోయలేని పుస్తకాల రద్దును మోపడం ఏ రకమైన విద్యావిధానం..? ఎల్‌కేజీ యూకేజీల నుంచే ర్యాంకుల వేట , గంటల కొద్దీ హోంవర్క్‌లు , మానసిక ఒత్తిళ్లతో బాల్యం బందీ అవుతోంది. ప్రతిరోజూ ఉల్లాసంగా బడికి వెళ్లాల్సిన పసి హృదయాలు , పాఠశాల పేరెత్తితేనే భయంతో వణికిపోతు న్నాయంటే..అక్కడ సాగుతున్న శారీరక , మానసిక వేధింపుల తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసు కోవచ్చు. భయపెట్టే బోధనా పద్ధతులు , వేధింపుల సంస్కృతి పిల్లల సృజనాత్మకతను మొగ్గలోనే తుంచేస్తున్నాయి.

లొంగిపోదామా?..నిల దీద్దామా..? (తల్లిదండ్రుల చెక్ లిస్ట్) సంధించాల్సిన అస్త్రం యాజమాన్యాల నుంచి ఆశించాల్సిన జవాబు దారీతనం

చట్టబద్ధత (గుర్తింపు)

ప్రభుత్వ గుర్తింపు పత్రాలు సక్రమంగా ఉన్నాయా..? గడువు ముగిసిందా..?

ఫీజుల పారదర్శకత

లఅడ్మిషన్ సమయంలోనే పూర్తి ఫీజుల రాతపూర్వక వివరాలు ఇస్తున్నారా..?

బోధనా అర్హత క్లాసులు చెప్తున్న వారికి బీఈడీ/ డిఈడి లాంటి కనీస అర్హతలు ఉన్నాయా..?

రక్షణ ప్రమాణాలు

ప్రాంగణంలో సీసీటీవీ నిఘా , ఫైర్ సేఫ్టీ , సురక్షిత రవాణా ఉన్నాయా..?

మానవీయ వాతావరణం

శారీరక శిక్షలు (కార్పోరల్ శిక్ష) లేని స్నేహపూర్వక బోధన ఉందా..?

మౌనం వీడితేనే మార్పు...!

అన్ని ప్రైవేటు విద్యా సంస్థలూ ఒకేలా ఉండవు. ఇప్పటికీ సేవా దృక్పథంతో, అత్యున్నత విలువలతో విద్యాబోధన చేస్తున్న సంస్థలు అనేకం ఉన్నాయి. కానీ , వ్యాపారమే పర మావధిగా భావించే సంస్థల ఆగడాలకు అడ్డుకట్ట పడాలంటే ప్రతి తల్లిదండ్రీ ఒక చైతన్య రథం కావాలి. విద్యా వ్యవస్థలో మార్పు కేవలం చట్టాల వల్ల మాత్రమే సాధ్యం కాదు, అది వినియోగదారుడిగా మారిన ప్రతి తల్లిదండ్రుల ఇంట్లోనే ప్రారంభం కావాలి. ప్రశ్నించడం మానేసిన రోజే దోపిడీకి లైసెన్స్ ఇచ్చి నట్లవుతుంది. భావి భారత పౌరుల భవిష్యత్తును కార్పొరేట్ శక్తుల పాలు చేయకుండా కాపాడు కోవాలంటే..తల్లిదండ్రులు మౌనం వీడాలి.నిలదీసే గొంతుకలే...రేపటి మెరుగైన విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు.ప్రశ్నిద్దాం... విద్యా వ్యాపారాన్ని నిరోధిద్దాం...బాల్యాన్ని కాపాడుకుందాం..!

# మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించిన సీఐ వై రామకృష్ణ





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస మండలము గిరిజన గ్రామం అయిన లొత్తూరు లో కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ ఆధ్వర్యములో మూఢనమ్మకాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మ కాల పై ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు వీలుగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు.ఇందులో భాగంగా ఎస్సై ఎన్.సునీల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బుధవారం లొత్తూరు గ్రామాన్ని సందర్శించి సిల్లంగి మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు సిల్లంగి వంటి మూఢనమ్మకాలను నమ్మి ఎలాంటి అపోహలకు గురికావద్దని,అనారోగ్య సమస్యలు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. శాస్త్రీయ ఆలోచన విధానాన్ని అలవరచుకోవడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సచివాలయ కార్యదర్శి, మహిళా సంరక్షణ కార్యదర్శికి తగిన సూచనలు చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నూతన చట్టాలపై కూడా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.మహిళల భద్రత,చిన్నారుల సంరక్షణ,సైబర్ నేరాల నివారణ,ప్రజల హక్కులు, బాధ్యతల గురించి వివరించి చట్టాలను గౌరవించాలని సూచించారు.ఏదైనా అనుమానాస్పద ఘటనలు,నేరాలు లేదా సామాజిక సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది,మహిళలు..

# ఎండిన నేల...ఎగసిన మంట....?

■ కరువైన వానజాడ.. పాతాళానికి జలమట్టం...?
■ నిలువునా వహిస్తున్న 'భానుడి' ప్రతాపం..?
■ పాతాళానికి జలాలు..పొంచి ఉన్న త్రాగునీటి ముప్పు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24** కాలం కాలరాస్తోంది.. వరుణుడు వంచించడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్నదాతల ఆశలు అడియాసలవు తున్నాయి. ఆషాఢం ముంగిట ఆకాశం కరుణిస్తుందని నమ్మి , అప్పులు తెచ్చి పెట్టు బడులు కుమ్మరించిన నల్లరేగడి రైతుకు ఇప్పుడు కన్నీరే మిగులుతోంది. జూన్ ఆఖరుకు వచ్చినా వాన జాడ లేకపోగా...భానుడు రౌద్రరూపం దాల్చడంతో మొలక దశలోనే పంటలు మాడిపోతున్నాయి. కంటి ముందే చేన్లు ఎండి పోతుంటే , ఏం చేయాలో పాలుపోక రైతాంగం గుండెలు బాదుకుంటోంది.

నిలువునా దహిస్తున్న 'భానుడి' ప్రతాపం...!

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ పై ఎన్నో ఆశలతో జిల్లా రైతులు పత్తి , మొక్కజొన్న , సోయాబీన్ పంటల సాగుకు శ్రీకారం చుట్టారు. తొలకరి పలకరింపుతో వేలాది ఎకరాల్లో విత్తనాలు నాటారు. కానీ , ఆ ఆనందం ఎంతోకాలం నిలవలేదు. రుతుపవనాలు ముఖం చాటేయడంతో గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరిగి పోయాయి.? భూమిలో తేమ శాతం పూర్తిగా హరించుకు పోవడంతో...?ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న పత్తి మొలకలు ఎండల తీవ్రతకు నిలువు నా ఎండిపోతున్నాయి. కొన్ని చోట్ల విత్తనాలు మొలకెత్త కుండానే భూమిలోనే మాడి పోతున్నాయి. జిల్లాలోని పలు మండలాల్లో పగుళ్లు బారుతున్న పొలాలు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

పాతాళానికి జలాలు.. పొంచి ఉన్న తాగునీటి ముప్పు...

వర్షాభావ పరిస్థితులు సాగు రంగాన్నే కాక , జిల్లా పర్యా వరణాన్ని సైతం కుదిపేస్తు న్నాయి. వర్షాలు లేక పోవడంతో భూగర్భ జలమట్టాలు ప్రమాద కరంగా పడిపోతున్నాయి. బావులు , బోరుబావులు ఇప్పటికే ఎండి పోతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు కొన సాగితే , పంటల నష్టంతో పాటు గ్రామాల్లో గుక్కెడు తాగునీటి కోసం కుండలు పట్టుకుని రోడ్లపైకి రావాల్సిన భయానక ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చ రిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మేల్కోవాలి..! ?ఈ సంక్షోభ సమయంలో ప్రభుత్వం , వ్యవసాయ శాఖ యుద్ధప్రాతిపదికన స్పందించాలి. క్షేత్రస్థాయిలో కరవు పరిస్థితులను సమీక్షించి , ప్రత్యామ్నాయ పంటల (పెసర, మినుము, తృణధాన్యాలు) సాగుపై రైతులకు తగిన మార్గ దర్శకత్వం చేయాలి. విత్తన నష్టాన్ని పూడ్చేందుకు సబ్సిడీ పై ప్రత్యామ్నాయ విత్తనాలు సరఫరా చేయడంతో పాటు , రైతాంగాన్ని ఆదు కునేందుకు తక్షణ సాయం ప్రకటించాలని ప్రజా సంఘాలు , రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# బేగంపేటలో ఆదర్శంగా నిలిచిన వార్డు సభ్యురాలు



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 24**రామగిరి మండలం ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని చాటుతూ స్థానిక వార్డు సభ్యురాలు మాతంగి సంజీవరాణి,ఆమె భర్త మాతంగి కుమార్ తమ కుమారుడు మాతంగి శ్రేయాస్‌ను బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు.ప్రైవేట్ పాఠశాల లో తొమ్మిదవ తరగతి పూర్తి చేసిన శ్రేయాస్‌ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ మాట్లాడుతూ... ప్రజాప్రతినిధులైన తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకంతో తమ కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం అభినందనీయమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందనే విషయాన్ని ఈ నిర్ణయం మరోసారి నిరూపిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థి తండ్రి మాతంగి కుమార్ కుమార్ ఆర్ట్స్ పేరుతో ప్రాంత ప్రజలకు సుపరిచితులని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్,వార్డు సభ్యుడు అంకతి కుమార్ తదితరులు పాల్గొని మాతంగి కుటుంబాన్ని అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల మద్దతు మరింత బలాన్ని చేకూరుస్తుందని వారు పేర్కొన్నారు.

# ఉద్దానములో కార్గో ఎయిర్ పోర్టు ప్రతిపాదనను రద్దు చేయాలి..

● వచ్చే నెల 25 న చలో ఆర్డీవో కార్యక్రమాన్ని జయప్రదానికి పిలుపు





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్దానాన్ని విధ్వంసం చేసే కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదన రద్దు చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ జూలై 15 తేదీన చలో పలాస ఆర్డిఓ కార్యాలయం జయప్రదం చేయాలని విప్లవ , వామపక్ష పార్టీలు పిలుపు నిచ్చారు.ఈ మేరకు కాశీబుగ్గలో రౌండ్ టేబుల్ మీటింగు జరిగింది..సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, లిబరేషన్ జిల్లా నాయకులు తామాడ సన్యాసిరావు, సిపిఐ ఎంఎల్ జనశక్తి నేత కోనేరు రమేష్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొనారి మోహనరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సి హెచ్ రవికుమార్ పిలుపునిచ్చారు. కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాధన రద్దు చేయాలని, పర్యావరణం పరిరక్షించాలని కోరుతూ జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంకు కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొమర వాసు జోగి అప్పారావు అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్ధాన ప్రాంతంలో ఏకకాలంలో ఆరు పంటల పండుతూ అనేక అంతర పంటలు పండే అత్యంత విలువైన భూములు, మరొకవైపున తీర ప్రాంతం నుండి రక్షణ కల్పిస్తూ జిల్లాను పర్యావరణ పర్యావరణపరంగా రక్షణ కల్పిస్తున్న ఉద్దాన ప్రాంతాన్ని ఎందుకు విధ్వంసాన్ని కోరుకుంటున్నారని కేంద్ర పౌర విమానవాస శాఖ మంత్రి కేంద్రాపురం రామ్మోహన్ నాయుడుని ప్రశ్నించారు.కార్గో ఎయిర్పోర్ట్ కట్టాలని చిత్త శుద్ధి మీకు ఉంటే మూలపేట పోర్టు కేటాయించిన 2300 ఎకరాల్లో 500 ఎకరాల కేటాయిస్తే బ్రహ్మాండమైన కార్గో ఎయిర్పోర్ట్ వస్తుందని మరి ఎందుకు అక్కడ కట్టడం లేదని ప్రశ్నించారు.జిల్లాలో సరుబుజ్జిలి వైపున ధర్మ ప్లాంట్ పేరుతో వేలాది ఎకరాలు, ఇటు అణు విద్యుత్ ప్లాంట్ తో వందలాది ఎకరాలు టెక్కలి ప్రాంతంలో పోర్టు కారిడార్ పేరుతో ప్రస్తుతానికి 23 గ్రామాల నుండి 38,000 ఎకరాలు, ఉద్దాన ప్రాంతంలో ప్రస్తుతానికి సుమారు 6000 ఎకరాలు, మరొకవైపున తీర ప్రాంతం భూములన్నీ కూడా ఆదానికి కట్టబెట్టేసి ఈ జిల్లాని ఎందుకు విధ్వంసానికి కోరుకుంటున్నారని కేంద్ర పౌర విమానాశ్రయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ప్రశ్నించారు. తరతరాలుగా వారసత్వంగా వస్తున్న ప్రజల భూములను దోపిడీ చేయడానికి ఎందుకు కోరుకుంటున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టపెట్టే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. మూడుసార్లు ఎంపీగా ఒకసారి కేంద్రమంత్రిగా ఉన్న మీరు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటి అని ప్రశ్నించారు.జిల్లా సస్యశ్యామలం చేయాలంటే జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఇచ్చాపురం వరకు రెండు పంటలకు నీరు ఇస్తే జల్లా. సశ్యామలం అవుతుందని అన్నారు. ఎందుకు నిధులు కేటాయించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత 20 నెలలుగా అవిశ్రాంతి పోరాటం జరుగుతుందని అందులో భాగంగానే కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదన రద్దు చేయాలని జూన్ 25 నుండి గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించి సంతకాల సేకరించి జూలై 15 వ తేదీకి అన్ని గ్రామాల నుంచి వినతి పత్రాలు తెచ్చి మహా ధర్నా సందర్భంగా ఆర్డిఓ గారికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎప్పటికైనా కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదన రద్దు చేయాలని,లేకపోతే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పౌరహక్కుల సంఘం జిల్లా నాయకులు పత్తిరి దానేసు సీఐటీయూ నాయకులు యన్ గణపతి , పి ఓ డబ్ల్యూ నాయకురాలు పి కుసుమ,ఎ ఐ కె యం నాయకులు మద్దిలి రామారావు,ప్రజా సంఘాల నాయకులు జుత్తు వీరాస్వామి, జి బాలకృష్ణ,పి నాగేశ్వరావు, జనశక్తి నాయకులు యం వినోద్ కుమార్, యస్ వీరాస్వామి, యు సోమనాదం, పి వైకుంఠరావు,దానయ్య కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు గుంటు లోకనాథం,ఎంపళ్ళ కామేశ్వరరావు, లండ రామస్వామి, వి సాంబమూర్తి,తదితరులు పాల్గొన్నారు...

# బీఎల్ఓల ఆధ్వర్యంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ



**ప్రజావాణి, జూన్ 24, (సిర్పూర్ టీ):** మండలం చింతకుంట గ్రామంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమూల పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటరు నమోదు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అధికారులు ప్రజలకు నేరుగా ఫారాలను అందజేసి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడం, సవరణలు చేయించుకోవడం, అర్హులైన ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఓటర్ల జాబితాల్లో ఖచ్చితత్వం, పారదర్శకతను పెంపొందించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమానికి విశేష స్పందన చూపగా, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బీఎల్ఓలకు అందజేయాలని అధికారులు సూచించారు.

# వెంకట్రావుపల్లిలో రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన

● సర్పంచ్ మచ్చ అరుణ యాదగిరి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 24**వెంకట్రావుపల్లి, : గ్రామ ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కల్పించే లక్ష్యంతో వెంకట్రావుపల్లి గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ శ్రీమతి మచ్చ అరుణ యాదగిరి బుధవారం శంకుస్థాపన చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరైన ఈ పనులు గ్రామంలోని పల్లె వైపు వెళ్లే ప్రధాన దారిలో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ రహదారి నిర్మాణంతో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులు తొలగి, మెరుగైన వసతులు కల్పించబడతాయని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్లపల్లి రవి, మండల పంచాయతీ అధికారి శేషయ్య సూరి, పంచాయతీ కార్యదర్శి నేరేడుగొమ్మ సాగర్ రావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాయినిగూడెంగ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా అమరారపు తిమోతిరాజు ఎన్నిక మరియు గద్దెనిర్మాణ శంకుస్థాపన



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 24**గో టు విలేజ్ కార్యక్రమం.MRPS వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో టు విలేజ్ సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలంలోని రాయిని గూడెంలో వీ?రా మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం, గద్దె నిర్మానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ MRPS , MSP సూర్యాపేట జిల్లా ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ MRPS సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఎమ్మెస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య మాదిగలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేల చైతన్యం చేయడం, అలాగే జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ గద్దెలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకొని,జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున చేపట్టడానికే గో టు విలేజ్ కార్యక్రమం చేపడుతున్నామని తెలియజేశారు.మరియు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెస్పి గరిడేపల్లి మండల అధ్యక్షుడు పోలేపల్లి రాంబాబు మాదిగ జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి పాల్గొనగా రాయినిగూడెం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా అమరారపు తిమోతిరాజును అధ్యక్షునిగా ఎన్నుకోగా,గ్రామ మాజీ సర్పంచ్ కడప దేవదనం, మాజీ సర్పంచ్ దోసపాటి స్వరూప బిక్షం లను గౌరవఅధ్యక్షులుగానూ,అధికార ప్రతినిధిగా ఇరుగు ప్రశాంతును, ప్రధాన కార్యదర్శిగా పిడమర్తి నాగరాజును, ఉపాధ్యక్షులుగా కడప ప్రేమ్ కుమార్, గుండెపంగు నాగేంద్ర బాబు,అమరారపు విజయ్ లను, ప్రధాన కార్యదర్శిగా అమరారపు బాబు, సహాయ కార్యదర్శిగా దోసపాటి రత్నాకర్, ప్రచార కార్యదర్శి మిద్దె బాలకృష్ణ, కోశాధికారిగా గుండెపంగు శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులుగా దార వెంకటేశ్వర్లు, మాతంగి తిమోతి, కడప జస్వంత్, ఉల్వలపూరి వీరస్వామి, బలుగూరి జయరాజ్, పిట్ట ప్రమోద్ కుమార్, కడప జైపాల్, దోసపాటి జయరాజ్, అమరారపు కరుణాకర్, కడప మైసయ్యా, లను ఎన్నుకోవడం జరిగింది. గరిడేపల్లి జై భీమ్ కార్యదర్శి నకిరేకంటి రవి పాల్గొనగా మరియు దోసపాటి వెంకటయ్య, పిడమర్తి నాగేశ్వరరావు, కడప దానియేలు, పిట్ట నాగేశ్వరరావు, పిడమర్తి వెంకటనారాయణ, కల్వకుంట్ల వెంకటరత్నం, గుండెపంగు సతీష్ మరియు గ్రామ పెద్దలు, మహిళలు, యువత విద్యార్థులు మొదలైన వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# అమర్‌నాథ్ యాత్రికుల సేవ కోసం అన్నప్రసాద సరుకుల లారీ ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దక్షిణాది అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అమర్‌నాథ్ యాత్రికులకు అన్నప్రసాద వితరణ కోసం పంపిస్తున్న సరుకుల లారీని దుబ్బాక పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తులకు అన్నదాన సేవలు అందించడం గొప్ప పుణ్యకార్యమని పేర్కొన్నారు.యాత్రికులకు ఆహారం,త్రాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించేందుకు సేవా సమితి చేస్తున్న కృషిని అభినందించారు.భక్తి, సేవాభావం కలిసిన ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలు స్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,సేవా సమితి ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు మరో అడుగు: వేములవాడలో ఆల్ఫోర్స్ స్కూల్ లాంచనంగా ప్రారంభం...

● వేములవాడలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల నూతన పాఠశాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.





**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -24 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బుధవారం రోజున ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.వేములవాడ పట్టణంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని విప్ కొనియాడారు. ప్రైవేట్ విద్యాసంస్థలు కేవలం లాభాపేక్షతో కాకుండా సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదన్నారు.విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆధునిక జ్ఞానంతో కూడిన విద్య అందించాలని, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి లక్ష్య సాధనకు మార్గనిర్దేశనం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రోశీడి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ , పట్టణ అధ్యక్షులు తుమ్ మధు, కౌన్సిలర్లు,ఆల్ఫోర్స్ విద్యా సంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమర్‌నాథ్ యాత్రికుల సేవలో మరోసారి తన పెద్ద మనసు చాటుకున్న మా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్న గారు.

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే వేలాది మంది భక్తులకు అన్నప్రసాద సేవలు అందించేందుకు పంపిస్తున్న సరుకుల లారీని దుబ్బాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రారంభించారు.ప్రజాసేవలోనే కాదు.. దైవసేవలోనూ ఎప్పుడూ ముందుండే మా అన్న గారు,భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న ఈ మహత్తర సేవా కార్యక్రమానికి తన మద్దతు తెలియజేయడం అభినందనీయం. పదవి కోసం కాదు... సేవ కోసం పనిచేసే నాయకుడు మా కొత్త ప్రభాకర్ రెడ్డి.



# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 24 (ప్రజావాణి)లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (24.06.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని,ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# భక్తాంజనేయ స్వామి దేవాలయ పునఃప్రతిష్టకు రూ.1,01,116 విరాళం



ప్రజావాణి,నంగునూరు, జూన్ 24 :నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో నిర్వహించనున్న పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా, ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమాల విజయవంత నిర్వహణకు పలువురు దాతలు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు.ఈ క్రమంలో మంగు రాధాకిషన్ రావు,వారి కుమారులు, కుటుంబ సభ్యులు కలిసి రూ.1,01,116 (అక్షరాల ఒక లక్ష ఒక వేయి నూట పదహారు రూపాయలు) విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేవాలయ అభివృద్ధి, పునఃప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా జరగాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందించినట్లు తెలిపారు.విరాళాన్ని స్వీకరించిన ఆలయ కమిటీ సభ్యులు మంగు రాధాకిషన్ రావు, వారి కుమారులకు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తుల సహకారంతో ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులుపాల్గొన్నారు.పునఃప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



గరిడేపల్లి ప్రజావాణి జూన్ 24 కీతవారిగూడెం గ్రామం, వడ్డెర కాలనికి చెందిన వరికుప్పల ఎల్లయ్య ఈ రోజు తెల్లవారుజామున గుండెపోటుతో హఠాత్తుగా మరణించిన విషయం తెలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, అలాగే ప్రభుత్వం ద్వారా అందే సహాయ సహకారాలను పొందేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. "ఎల్లయ్య మరణం కుటుంబానికి తీరని లోటు. ఈ బాధాకర సమయంలో మేమంతా వారి కుటుంబానికి అండగా నిలుస్తాము. ప్రభుత్వం నుండి లభించే సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా కృషి చేస్తాము" అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కే. చాంద్ మియా కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు సభ్యులు బండారు సైదులు 7వ వార్డు సభ్యులు ఎస్.కే. మీరా వరికుప్పల శ్రీను లక్ష్మయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు. మృతుడు వరికుప్పల ఎల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే మనోధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.

# విద్యార్థుల భవిష్యత్తుకు పునాది ప్రాథమిక పాఠశాల






ప్రజావాణి,నంగునూరు, జూన్ 24:విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక విద్య అని గట్ల మల్యాల సర్పంచి ఇంగే నరేశ్ అన్నారు. తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గట్లమల్యాల ప్రాథమిక పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థుల విద్యా జీవితానికి తొలి అడుగుగా భావించే అక్షరాభ్యాసం కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. చిన్నారులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గట్ల మల్యాల గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాడ వీరారెడ్డి మాట్లాడుతూ చక్కటి విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను గ్రామస్తులు ఆదరించాలని కోరారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మెరుగు వెంకటి, గడీల శ్రీకాంత్, వైఎస్ఎన్ఎల్ అన్నపూర్ణ, ఎనగందుల లావణ్య, మీస వనజ, తిప్పని వైష్ణవి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం ముగిసింది.

# ఇమామ్ హసన్ హుస్సేన్ బలిదానానికి ప్రతీకగా మొహర్రం...

- బీబీకి-ఆలంను సందర్శించి పూల చాదర్ దట్టిని సమర్పణ.
- వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా జూన్ 24 మొహర్రం పండుగ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఖాజిమహేల్లా లో ఉన్న బీబీకా ఆలం ను శియా అసోసియేషన్ సభ్యులతో కలిసి సందర్శించి..పూల చాదర్ దట్టిని సమర్పించిన యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ కమెటీ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ కర్బల మైదానంలో ఇమామ్,హసన్ హుస్సేన్ బలిదానానికి ప్రతీకగా మొహర్రం పండుగను నిర్వహిస్తారన్నారు. ఇస్లాంను ప్రపంచానికి వ్యాప్తింప చేసే సమయం లో హజరత్ మొహమ్మద్ ముస్తఫా , సల్లేల్లాహు అలై హువ సల్లం మనవళ్ళు , కర్బలా మైదానంలో యుద్ధం , జరిగే సమయంలో హసన్ హుస్సేన్ బలి అయ్యారని , వారితో పాటు వారి కుటుంబాన్ని సైతం హత మార్చారన్నారు. హసన్ హుస్సేన్ వారి కుటుంబాన్ని షహీద్ లుగా పరిగణించారని తెలిపారు. వారి బలిదానాన్ని స్మరించు కుంటూ శియా ముస్లింలు , మాతం నిర్వహిస్తూ తమ రక్తాన్ని చిందిస్తారని తెలిపారు. అదే విధంగా ప్రపంచ మానవాళికి మార్గ దర్శకులు ఇమామ్ కుటుంబం అని అన్నారు. ఈరోజు వాళ్ల కుటుంబ సభ్యుల బలిదానం వల్లనే ప్రపంచమంతా ఇస్లాం వ్యాప్తి చెందిందని తెలిపారు. అలాగే యాదాద్రి జిల్లా గ్రామ పంచాయతీ పరిధిలోని పీర్ల కొట్టాల వద్ద , భువనగిరి మున్సిపల్ పరిధిలో పీర్ల కొట్టాల వద్ద , గురువారం 25 రోజు, శుక్రవారం 26 , జూన్ రోజున పారిశుధ్య కార్య క్రమాలు నిర్వహించి , మొరం మట్టితొ పాటు లైట్లు ఏర్పాటు చేయాలనీ అధికారులను కోరారు. అదే విధంగా మొహర్రం ఆశుర , శుక్రవారం 10 26వ తేదీన మధ్యాహ్నం 3:00 గంటలకు జంఖాన్ గూడా ఆశుర్ ఖానా నుండి మాతం ప్రదర్శన , మొదలుకొని బీబీ కా అలావా వరకు కొనసాగుతుందని , సాయంత్రం హైదరాబాద్ చౌరస్తా , కర్బల నుండి 7 గంటలకు శియా ముస్లింలు , మాతం ప్రదర్శన ప్రారంభం అయ్యి ఖాజి మహేల్లా ఖాసీం దూల పీర్ల కొట్టం వరకు మాతం నిర్వహిస్తారని దానికి మున్సిపల్ అధికారులు రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని మాతంకు పోలీసులు భద్రత ఏర్పాట్లను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శియా ముస్లిం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రజా హుస్సేన్ , ప్రధాన కార్యదర్శి కల్బె హుస్సేన్ , ఉపాధ్యక్షులు మహేది హుస్సేన్ , సయ్యద్ అద్నాన్ , హుస్సేన్ , సయ్యద్ అలీ హుస్సేన్ , ఆబెది సయ్యద్ , హైదర్ హుస్సేన్ , ఆబెది సయ్యద్ , మీసం , సయ్యద్ అలీ మొహమ్మద్ ఎండీ నాజిమ్ , ఎండీ ఉస్మాన్ , పల్లెర్ల కుమార్ , సత్యం తదిత రులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...

- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడమే మనందరి లక్ష్యం.
- అరోరా యూనివర్సిటీలో అవగాహన సదస్సు.
- డ్రగ్స్ పై లఘు చిత్రాలు.. గోడ పత్రికల ఆవిష్కరణ.
- జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి వి. మాధవి లత.






యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాధక ద్రవ్య నిషేధ దినోత్సవం , అక్రమ రవాణ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు అరోరా యూనివర్సిటీలో కళాశాల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , జిల్లా ప్రోహిబిషన్ , ఎక్సైజ్ శాఖ , డ్రగ్ అవగాహన , సంరక్షక యూనిట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన కార్య క్రమంలో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి వి. మాధవి లత పాల్గొని మాట్లాడుతూ డ్రగ్ వాడకం , దానికి ఆకర్షితులు కావటం యువత ఒక ప్యాషన్ గా మారింది.ఇటువంటి దురల వాటులోకి వస్తున్నారని ,మరికొందరు మానసిక వత్తిడి తగ్గుతుందని , అలవాటు చేసుకోవటం జరుగుతుందని , ఇది వ్యసనంగా మారి జాతీయ సంపద అయిన యువత తమ జీవితాన్ని కోల్పో తుందని , ఒక్కసారి ఈ మాధక ద్రవ్య నేరంలో చిక్కు కుంటే చట్టం నుండి తప్పించుకోవటం జరగదని , యువత ముఖ్యంగా దీనికి దూరంగా ఉండాలని తెలుపుతూ , ర్యాగింగ్ కూడా ఒక అనాగరిక చర్య అని , ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే చట్టం విధించే శిక్షలే కాకుండా కళాశాల నుండి డీబార్ కూడా చేయటం జరుగుతుందని , జాతీయ న్యాయ సేవ సంస్థ డ్రగ్ అవేర్నెస్ , వెల్నెస్ నావిగెషన్ అనే న్యాయ సేవల పథకాన్ని రూపొందించిందని , ఈ పథకం క్రింద ప్రత్యేక జిల్లా యూనిట్ ఉందని ఇందులో జిల్లా వైద్యాధికారి , జిల్లా విద్యాధికారి , ఎక్సైజ్ సూపరింటెండెంట్ , న్యాయ వాదులు , పారా లీగల్ వాలంటీర్లు ఉంటారని వీరు తగిన న్యాయ సేవలు , సహాయం అందేలా తోడ్పడుతారని తెలుపుతూ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని , ఆసిడ్ దాడులు కూడా ఒక అనాగరిక చర్యే అని , న్యాయ సేవ సంస్థ బాదితులకు న్యాయ సహాయంతో పాటు నష్ట పరిహారం కూడా అంద చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణు మూర్తి తమ శాఖ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు , తనిఖీలు నిర్వహిస్తున్నట్లు,ముద్దాయి లకు , అక్రమ రవాణా చేసే వారి పై కేసులు పెట్టి శిక్ష పడేలా కృషి చేస్తుందని తెలిపారు. భువనగిరి డీఎస్పీ బి. రవీందర్ యువత నేర ప్రవృత్తి మాను కోవాలని , పొగ త్రాగడం , మద్యం సేవించటం వ్యాసనాలకు లోనైతే జీవితానికి అర్ధం ఉండదని తెలిపారు. జిల్లా మానసిక ఆరోగ్య ప్రాజెక్ట్ అధికారి డా. ప్రీతి స్వరూప్ డ్రగ్ అలవాటు మార్చు కోవటానికి ఏవిదంగా మన జీవన నడవడిని మార్చు కోవాలో , డ్రగ్ అలవాటు వలన మనకు కలిగే దుష్పలితాల పై వివరించారు. ట్రైని ఎక్సైజ్ ఇఎస్ వికాస్ , ఎక్సైజ్ సి.ఐ లు రాధ కిషన్ , బాలోజీ నాయక్ , ఎక్సైజ్ శాఖ విధులు , మాధకద్రవ్య నిషేధం పై వారి శాఖ చేసే కృషిని వివరించారు. కళాశాల డైరెక్టర్ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ అరోరా విద్యా సంస్థలు కేవలం చదువు శిక్షణ కాక ,క్రమశిక్షణ రేపటి జీవితానికికావాల్సిన విద్యా నైపుణ్యత కూడా నేర్పిస్తున్నామని , ఇలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వ హించటానికి మా విద్యా సంస్థలు ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. న్యాయ సహాయ న్యాయ వాదులు ఎస్. సాయి శ్రీనివాస్ , బి. వెంకటేష్ లు న్యాయ సహాయం , చట్టం పరిధులు , శిక్షల అమలు అంశాల పై వివరించారు. కార్యక్రమంలో డ్రగ్ వలన కలిగే నష్టాల పై లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఎక్సైజ్ శాఖ రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో ఎక్సైజ్ శాఖ , సివిల్ పోలీసు , కళాశాల అధ్యాపక బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో కందకాలు.. రైతు ఆత్మ హత్య యత్నం

- పంట భూమిలో అక్రమంగా కందకాలు కొట్టిన ఫారెస్ట్ అధికారులు.
- భూమిని లాక్కొడానికి కొందరు ప్రయత్నిస్తున్నారంటు ఆరోపణలు.
- న్యాయం చేయాలనీ అధికారులను వేడుకుంటున్న బాధితులు.







రాజన్న సిరిసిల్ల /విర్నపెల్లి /ప్రజావాణి వీర్నపల్లి మండలం కేలోతు తండాలో పంట పొలం లో జేసీబీ తో కందకాలు తవ్వుతున్నారని బన్నాజీ అనే రైతు పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం

విర్నపెల్లి మండలం వన్ పెల్లి గ్రామానికి చెందిన అజ్మీరా బన్నాజీ కేలోత్ తండా లో తన పంట భూమిలో ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కందకాలు తవ్వడం రైతు బన్నాజీ, కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు.40 యేండ్ల నుండి సాగు చేస్తున్న భూమిని గ్రామంలో కొందరు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారంటు ఆరోపణలు చేశాడు. గ్రామంలో కొందరు పెద్ద మనుషులు కావాలని అధికారులకు పిర్యాదులు చేస్తూ మా భూమిలోకి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అనేక మంది ఫారెస్ట్ భూములను ఆక్రమించి సాగు చేస్తున్న వారి పై చర్యలు లేవన్నారు.మాపై కొందరు కక్ష పూరితంగా వ్యవహారిస్తూ అక్రమంగా కందకాలు తవ్వి ప్లాంటేషన్ ఏర్పాటు చెయ్యలని చూస్తున్నారని అన్నారు. కుటుంబ పోషణ నిమిత్తం పంట సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తూ రోదిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విచారణ జరిపి మాకు న్యాయం చెయ్యాలని కోరుతున్నారు.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణి






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 24 ( ప్రజావాణి ) గాడిపల్లి పరమేశ్వర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నేడు 4 వార్డుల పరిధిలోని 17 పంపిణీ కేంద్రాల్లో ఘనంగా ప్రారంభించబడింది.ఈ కార్యక్రమం కింద మొత్తం 23,694 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో స్వయం సహాయక సంఘాల (ఎస్ ఎచ్ జి )మహిళలు 21,889 మంది, కాని మహిళలు 1,805 మంది ఉన్నారు.నేడు ప్రారంభమైన పంపిణీ కార్యక్రమం అన్ని కేంద్రాల్లో సజావుగా కొనసాగుతోంది. అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు క్రమపద్ధతిలో కేంద్రాలకు వచ్చి చీరలను స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శ్రీమతి ఏ. శైలజా మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని పేర్కొన్నారు.

# తల్లాడ ఇరిగేషన్ కార్యాలయంలో అధికారుల ఇష్టారాజ్యం...?

- సమయపాలన పాటించని ఉద్యోగులు... రైతులకు తప్పని పడిగాపులు...?

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**

ఖమ్మం జిల్లా తల్లాడ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం, ఇరిగేషన్ సబ్ డివిజన్ నెంబర్ 3, తల్లాడ మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగుల తీరుపై రైతులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఖాళీగా కుర్చీలు.. రైతుల నిరీక్షణ

ఉదయం 10:30 గంటలు దాటినా కార్యాలయంలో చాలా మంది ఉద్యోగుల కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సాగునీటి సమస్యలు, కాలువల మరమ్మతులు, బిల్లుల చెల్లింపులు, ఇతర పనుల కోసం వచ్చిన రైతులు, కాంట్రాక్టర్లు గంటల తరబడి అధికారుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది.

సమయపాలన గాలికి... పట్టించుకోని ఉన్నతాధికారులు...?

ప్రభుత్వ కార్యాలయాల వేళలు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అయినప్పటికీ చాలా మంది ఉద్యోగులు 11:00 గంటల తర్వాతే కార్యాలయానికి వస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయం తర్వాత కూడా సకాలంలో విధులకు హాజరు కావడం లేదని




వాపోతున్నారు.

పనులకు తీవ్ర జాప్యం...!

సమయానికి అధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతుల ఫైళ్లు ముందుకు కదలడం లేదు. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న వేళ కాలువల నిర్వహణ, తూముల మరమ్మతులు, నీటి విడుదలపై స్పష్టత లేక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఒక సంతకం కోసం రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని రైతులు ఆగ్రహం




అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు తల్లాడ సబ్ డివిజన్ కార్యాలయంపై దృష్టి కేంద్రీకరించి ఉద్యోగుల హాజరుపై నిఘా పెట్టాలని, సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బయోమెట్రిక్ హాజరు అమలు చేసి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తోటపల్లి వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీ.

- ముగ్గురికి స్వల్ప గాయాలు



**బెజ్జంకి జూన్ 24 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి గ్రామ స్టేజ్ సమీపంలో రాజీవ్ రహదారిపై బుధవారం ఉదయం కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం, TS 07 FC 6040 నంబర్ గల మారుతి ఆల్టో కారులో హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్ నంగునూరు సంతోష్, పుల్లయ్య, ఆయన భార్య, ఓ బాలుడు కరీంనగర్‌లో జరిగే పెళ్లికి వెళ్తున్నారు. ఈ క్రమంలో తోటపల్లి సమీపంలోని రాజీవ్ రహదారిపై కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి చెట్టును ఢీకొట్టింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే టోల్ ప్లాజా సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న టోల్ ప్లాజా సిబ్బంది అంబులెన్స్ సహాయంతో కారులో చిక్కుకున్న వారిని బయటకు తీసి ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యార్థుల సౌకర్యం కోసం వాటర్ ఫ్రిజ్ అందించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్





**ప్రజావాణి// గోదావరిఖని :**రామగుండం మహిళా గురుకుల కళాశాలలో విద్యార్థులకు చల్లని తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో వాటర్ ఫ్రిజ్‌ను అందించారు. గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ తేజస్విని తదితరులు విద్యార్థుల అవసరాన్ని ఎమ్మెల్యే, మేయర్ మహంకాళి స్వామి, అదనపు కలెక్టర్ అరుణశ్రీ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ఫ్రిజ్‌ను ప్రిన్సిపాల్ తేజస్విని, కవ్వంపల్లి సతీష్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్, రోడ్డు సౌకర్యం, కుట్టు మిషన్ల పంపిణీ, కళాశాల పరిసరాల పరిశుభ్రత వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు కార్పొరేషన్ ద్వారా వాటర్ ఫ్రిజ్ అందించడం అభినందనీయమని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం సహకరిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, మేయర్ మహంకాళి స్వామి, అదనపు కలెక్టర్ అరుణశ్రీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గురుకుల పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

- పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- అర్హతలు ఉన్న వారికే 100 జతల జీవాల పంపిణీ

**ప్రజావాణి వేములవాడ టౌన్ 24 జూన్ 2026**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 100 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక



కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.. కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు. నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడిగా మిట్టపల్లి సురేందర్ ఏకగ్రీవ ఎన్నిక

- న్యాయ సేవా ప్రజా చైతన్య సమితి రాష్ట్ర స్థాయి మహాసభలో



**జమ్మికుంట జూన్ 24 (ప్రజావాణి)** నిజామాబాద్ నగరంలోని కపిల హోటల్ బ్యాంక్వెట్ హాల్‌లో జరిగిన న్యాయ సేవా ప్రజా చైతన్య సమితి రాష్ట్ర స్థాయి మహాసభలో ఒక కీలక నియామకం జరిగింది. సంస్థ సమాచార హక్కు చట్టం విభాగానికి సంబంధించి కరీంనగర్ జిల్లా నూతన అధ్యక్షుడిగా మిట్టపల్లి సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు చాపల కిరణ్ కుమార్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పుచ్చుల నాగేష్ ల సంయుక్త సూచనల మేరకు ఈ ఎంపిక జరిగింది. ఈ సభకు రాష్ట్ర జిల్లా పరిధిలో ని వివిధ గ్రామాలు మండలాలు డివిజన్ల వారీగా ప్రతినిధులు చట్టాల కార్యకర్తలు తరలివచ్చారుసమావేశంలో నూతనంగా ఎన్నికైన మిట్టపల్లి సురేందర్‌కు రాష్ట్ర అధ్యక్షుల వారి చేతుల మీదుగా అధికారిక నియామక పత్రం ఐడెంటి కార్డును అందజేశారు. అనంతరం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం 2005పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ కమిటీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా ఆర్థికాభివృద్ధికి పాటుపడాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా జిల్లా ఆర్థికాభివృద్ధికి మరింత పాటుపడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశంలో బ్యాంకుల 2025-26 ఆర్థిక సంవత్సర పని తీరును సమీక్షించి, 2026-27 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాల రుణాల విభాగంలో నిర్దేశించుకున్న రూ.11,635.78 కోట్ల లక్ష్యానికి గాను, రూ.12,551.44 కోట్లు అందించి, 107.87 శాతం నమోదు చేసినందుకు జిల్లా బ్యాంకింగ్ రంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ రుణాలు పంపిణీలో జిల్లా బ్యాంకులు ముందంజలో ఉన్నాయని, వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ.8378.18 కోట్ల లక్ష్యానికి గాను రూ.9841.64 కోట్లు రుణాల రూపంలో అందించి, 117.47 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగంలో పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.4,487.89 కోట్లు కాగా, రూ.4,008.20 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ టర్మ్ లోన్ల పంపిణీలో 134.82 శాతం ప్రగతి నమోదైందన్నారు. ఎంఎస్ఎంఈ రంగంలో రూ.2,968 కోట్ల లక్ష్యానికి గాను రూ.2,293 కోట్ల రుణాలు పంపిణీ చేసి 77.25 శాతం లక్ష్య సాధన జరిగినట్లు తెలిపారు. విద్యా రుణాల విషయంలో రూ.96.98 కోట్ల లక్ష్యానికి కేవలం రూ.28 కోట్లు



మాత్రమే పంపిణీ కావడం గమనార్హమన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ విద్యా రుణాలపై విస్తృత అవగాహన కల్పించి, రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు విద్యా రుణాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ రుణాల పంపిణీలో 238 శాతం లక్ష్య సాధన నమోదైందని, జిల్లాలో ప్రస్తుతం 232 బ్యాంకు శాఖలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో స్వయం ఉపాధి ప్రోత్సాహంలో భాగంగా ముద్ర పథకం క్రింద రూ.536 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద రూ.13.17 కోట్ల వ్యయంతో 271 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, వాటి ద్వారా 2,981 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల అభివృద్ధి పథకం క్రింద 65 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 1,554 దరఖాస్తులకు బ్యాంకులు



ఆమోదం తెలపగా, 1524 మందికి రూ.12.43 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా జిల్లాలోని 9,599 స్వయం సహాయక సంఘాలకు రూ.891.67 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు తెలిపారు. అయితే 1,036 సంఘాలకు సంబంధించిన రూ.25.56 కోట్ల ఎన్‌పీఏలు ఆరు నెలలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లకు సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 1,070 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్సీ అభివృద్ధి శాఖకు సంబంధించి 171 యూనిట్లు గ్రౌండింగ్ దశలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ యశ్వంత్ సాయి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్, ఎస్సీ అభివృద్ధి అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం ఎల్డిఎం రవి ప్రసాద్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు దోహదం



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 24:**చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు దోహదం చేస్తాయని గట్లమల్యాల సర్పంచి ఇంగే నరేశ్ చెప్పారు. రిలయన్స్, క్రై స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బుధవారం గట్లమల్యాలలో మన ఊరు మన అంగన్వాడీ కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కళాజాత ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, బాలల ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్యపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటలు, నాటికల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చిన్నారుల సంరక్షణపై చక్కటి సందేశాలు అందించారు. సర్పంచ్ ఇంగే నరేష్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్, వార్డు సభ్యులు లోకటి సతీశ్, నాయకులు, జయ రాములు, ఐసీడిఎస్ సూపర్ వైజర్లు రమాదేవి, రజిత, రిలయన్స్ సూపర్ వైజర్లు నవత, సరిత, సీఆర్పీ శిరీష, అంగన్వాడీ టీచర్లు నిర్మల, రమ, పూజిత, మహిళా సంఘాల నాయకులు,అంగన్వాడీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**మన ప్రజావాణి చొప్పదండి నియోజకవర్గం జూన్ 24**గంగాధర: గంగాధర మండలం చెర్లపల్లి (ఆర్) గ్రామనికి చెందిన పుల్కం కావ్య తిరుపతి నూతన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి కావడంతో బుదవారం గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారులు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతిఒక్క పేదకుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు లభిదారులు పుల్కం కావ్య తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కర్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య, ఉపసర్పంచ్ నేరళ్ళ అయిలయ్య, కాంగ్రెస్ నాయకులు అట్ల శేఖర్ రెడ్డి, దాది అశోక్, తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తి రెడ్డి



**ప్రజావాణి శాయంపేట:** మండల కేంద్రంలోని ఎస్వి కేకే ఫంక్షన్ హాల్లో జరిగిన తనుశ్రీ -- రేవంత్ కుమార్ వివాహ మహోత్సవానికి చందుపట్ల కీర్తి రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిదర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి , పార్లమెంట్ కో-కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు , జిల్లా నాయకులు కానుగుల నాగరాజు , వనము దేవరాజు , బాసని విద్యాసాగర్ , కోమటి రాజశేఖర్ , కడారి చంద్రమౌళి , సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంట రైతులకు 86 కోట్ల రూపాయలు చెక్కుల పంపిణీ

- మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 24 ( ప్రజావాణి ) గాడిపల్లి పరమేశ్వర్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి** సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన తూంకుంట రైతులకు చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి తూంకుంట గ్రామంలో 24 ఏకరాలకు గాను మూడవ విడతగా స్థలాన్ని ఇచ్చిన రైతులకు డిఆర్ఓ మాలతితో కలిసి కలెక్టర్ 86 కోట్ల రూపాయల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ దఫాగా ఈ చెక్కులు అందించడం జరిగిందని, మిగిలిన వారికి తరువాత అందించడం జరుతుందని తెలిపారు.

# బీఎస్పీ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం

- మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాన్యశ్రీ కాన్షీరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు
- బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు



**జమ్మికుంట జూన్ 24 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లాహుజురాబాద్ నియోజవర్గంలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగిందిఈ సమావేశానికి గిన్నారపు మహేందర్ అధ్యక్షత వహించారు సమావేశం ప్రారంభంలో మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాన్యశ్రీ కాన్షీరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ కార్యక్రమానికి హాజరైన పల్లె ప్రశాంత్ గౌడ్ జోన్ ఇన్చార్జి ఈ సందర్భంగా మాట్లాడుతూ, రానున్న ఎన్నికల దృష్ట్యా బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు బీఎస్పీ సిద్ధాంతాలను బహుజన రాజ్య స్థాపన లక్ష్యాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ డా.అంబాల ప్రభాకర్ సీనియర్ నాయకులు దొడ్డే సమ్మయ్య, మారపెల్లి మోగిలయ్య, గరిగే చంద్రయ్య, ఈదునూరి రమేష్, రాచపెల్లి రమేష్, ఇల్లందుల రమేష్,రాజు అగ్నితేజ తదితరులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ చేసిన ఉపాధ్యాయురాలు పుష్పకు ఘన సన్మానం





**చిత్తూరు జూన్ 24 ప్రజావాణి:** చిత్తూరులోని సంతపేట మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న టి.పుష్ప పదవీ విరమణ సందర్భంగా, పలువురు ఉపాధ్యాయుల బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరులోని సంతపేట మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నందు, స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఉపాధ్యాయురాలు టి. పుష్ప పదవీవిరమణ కార్యక్రమం బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పుష్ప మనోహర్ దంపతులను ఉపాధ్యాయులు, విద్యార్థులు బంధువులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం 2000 సంవత్సరంలో ఎస్జిటిగా ఉద్యోగం పొంది సంతపేట మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తూ అనంతరం 2001లో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది అదే పాఠశాలలో 26 సంవత్సరాలుగా, టీచర్ వృత్తిగా కొనసాగి బుధవారం పదవీవిరమణ పొందడం జరిగింది. సంతపేట మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో ఉపాధ్యాయురాలు పుష్ప అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ తప్పదని ఉద్యోగ నిర్వహణలో ఆమె చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు దిశ నిర్దేశం చేయడంలో కీలకంగా ఉంటుందన్నారు. ఆమె ఒక ఉపాధ్యాయురాలుగా అందరితో కలిసి మెలిసి మంచి పేరు తెచ్చుకున్నారని పదవీ విరమణ పొందుతూ విద్యార్థులను, ఉపాధ్యాయుల బృందాన్ని విడిచి వెళ్లడం చాలా బాధాకరంగా ఉందన్నారు. కుటుంబంతో కలిసి తమ జీవితాన్ని సంతోషంగా గడపాలని భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో కలకాలం కుటుంబంతో సంతోషంగా ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల ఆశాదీపం ...!

- ‘ఆదివాసీ వికాసరత్న’ రాహుల్ ప్రస్థానం
- దేశంలోనే ఉత్తమ ప్రాజెక్ట్ అధికారి పురస్కారం
- గిరిజన ప్రగతికి సరికొత్త బాటలు
- ఐటీడీఏలో ఓ కొత్త వెలుగు
- ఈ నెల 25 తో రాహుల్ రెండేళ్ల పాలన పూర్తి..





**భద్రాచలం/మన ప్రజావాణి (జూన్ 24):** గిరిజన ప్రాంతమంటే కేవలం సమస్యల చిరునామా కాదు.. సరైన నాయకత్వం ఉంటే ‘ప్రగతికి వేదిక’ అని నిరూపించిన అధికారి ఆయన...! పేరు బి.రాహుల్ ఐఏఎస్ ! భద్రాచలం ఐటీడీఏ పీఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి, గిరిజన గుండె చప్పుళ్లను అర్థం చేసుకుంటూ, ఆ అడవి బిడ్డల ముఖాల్లో చిరునవ్వులు నింపడమే లక్ష్యంగా సాగించిన ‘నిశ్శబ్ద విప్లవం’ ఇది...!రెండేళ్ల కాలం.. పదుల కొద్దీ సంస్కరణలు...! అక్షరాస్యతలో ‘ఉద్దీపకం’ నుంచి, గిరిజన కళలకు చిరునామాగా మారిన మ్యూజియం వరకు ‘రాహుల్ మార్క్’ పాలన గిరిజన చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఆదివాసి సంఘాలే స్వయంగా ‘ఆదివాసీ వికాస రత్న’ అని కీర్తించగా, దేశంలోనే ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా కేంద్రం గుర్తించింది. ఆ ‘ధీరోదాత్తుని’ రెండేళ్ల అద్భుత ప్రస్థానంపై ప్రత్యేక కథనం...

**భద్రాచలం గిరిజన వికాస సారథి**

భద్రాచలం ఐటీడీఏ పీఓ బి.రాహుల్ ప్రస్థానం ఒక స్ఫూర్తిదాయక ప్రయాణం. 2024 జూన్ 25వ తేదీన భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బి. రాహుల్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. తన రెండేళ్ల పరిపాలనా కాలంలో గిరిజన ప్రాంతాల్లో ఒక విప్లవాత్మక మార్పును తీసుకువచ్చారు. కేవలం పరిపాలనా పరమైన నిర్ణయాలకే పరిమితం కాకుండా, గిరిజన సంస్కృతిని, విద్యను, జీవనోపాధిని ఉన్నత శిఖరాలకు చేర్చేలా ఆయన అనుసరించిన వ్యూహాలు నేడు గిరిజన లోకానికి ‘దిక్సూచి’గా నిలుస్తున్నాయి. గిరిజన సమాజం పట్ల ఆయనకు ఉన్న అంకితభావానికి గుర్తింపుగా,25 ఆదివాసి సంఘాలు ఆయనను ‘ఆదివాసీ వికాస రత్న’ అనే బిరుదుతో సత్కరించడం ఆయన కృషికి నిదర్శనం.

**విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు**

“విద్యే ప్రగతికి సోపానం” అని నమ్మిన రాహుల్ గిరిజన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు ‘ఉద్దీపకం’ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఇంగ్లీష్, గణితం, తెలుగు భాషల్లో పట్టు సాధించేలా ప్రత్యేక పుస్తకాలను రూపొందించారు. దీని ఫలితంగా 90 శాతం మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. 2025-26లో దీనిని 1,2,3 ఉద్దీపకం వర్క్ బుక్ మార్పులు చేర్పులతో రూపొందించి, 6,7,8,9,తరగతులకు కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన ప్రత్యేకమైన వర్క్ బుక్ రూపొందిస్తున్నారు.

**కెరీర్ గైడెన్స్ :**

విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలు, భవిష్యత్తు లక్ష్యాలపై అవగాహనకు గత సంవత్సరం గిరిజన విద్యా సంస్థల్లో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం అమలు చేశారు. టెన్త్, ఇంటర్ తర్వాత అందుబాటులో కోర్సులు, కెరీర్ అవకాశాలను తెలియచేసే ఆరు కెరీర్ అవేర్ నెస్ ఫ్లెక్సీలు విద్యాసంస్థల్లో పెట్టి బాలబాలికలను ప్రోత్సహించారు. వినూత్నమైన ఈ ప్రోగ్రాం రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపును పొందింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో భద్రాచలం ఐటిడిఏ ద్వారా చేపట్టిన కెరీర్ గైడెన్స్ ను అమలు చేయాలని ఉత్తర్వులు వెలువడటం గమనార్హం. రాష్ట్రంలోని 712 పీఎం శ్రీ స్కూల్స్ లో అమలు చేయాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు.

**బడులు బాగుకోసం**

ఐటీడీఏ నిధులతో గిరిజన విద్యా సంస్థలను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దారు. పినపాక, చర్ల, దుమ్ముగూడెం, అశ్వారావుపేట పాఠశాలల్లో నూతన తరగతి గదుల నిర్మాణం, భద్రాచలం బాలురు, బాలికల ఆశ్రమ పాఠశాలల్లో రూ.48 లక్షల వ్యయంతో అత్యాధునిక ‘ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ డైనింగ్ హాళ్ల’ ఏర్పాటు, భద్రాచలం పట్టణంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.27.9 లక్షలతో విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హాల్ నిర్మాణం. ఇలా ఎన్నో బడుల బాగు కోసం నిర్మాణాలు చేపట్టారు.

**ఆర్థిక చేయూత**

ప్రతిష్ఠాత్మక ఐఐటీలు, నీట్, సెంట్రల్ యూనివర్సిటీలు, వైద్య కళాశాలల్లో సీట్లు పొందిన దాదాపు 50 మంది గిరిజన విద్యార్థిని విద్యార్థినులకు వారి ఉన్నత చదువులకోసం రూ.50,000 నగదు సహాయం, లేక లాప్టాప్ లు అందించడం విశేషం.

**క్రీడా రంగంలో గిరిజన జయకేతనం**

గిరిజన క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు హాకీ, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, బాల్ బాడ్మింటన్, హ్యాండ్ బాల్, ఫుట్ బాల్ వంటి నూతన క్రీడలను మొదటిసారిగా గిరిజన పాఠశాలల్లో పరిచయం చేశారు. దీని ఫలితంగా ఐటీడీఏ వరుసగా రెండో సారి ఓవరాల్ ఛాంపియన్ షిప్‌లను గెలుచుకోవడమే కాకుండా, జాతీయ స్థాయిలో పదుల సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం విశేషం అలాగే భద్రాచలంలో మినీ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణ గావించి స్టేడియం నిర్మాణానికి నిధులు వచ్చేలా కృషి చేశారు.

**సంస్కృతికి పట్టం- ట్రైబల్ మ్యూజియం**

రాహుల్ పాలనలో గిరిజన సంస్కృతికి ఒక సరికొత్త గుర్తింపు లభించింది.భద్రాచలంలో ఆధునీకరించబడిన గిరిజన మ్యూజియం, ఒక సంవత్సర కాలంలో 1.5 లక్షల సందర్శకులను ఆకర్షించటం విశేషం. దీని అభివృద్ధికి ఢిల్లీ నుంచి రూ.1కోటి నిధులు మంజూరు కావడం విశేషం. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం "బెస్ట్ రూరల్ టూరిజం" (2025) అవార్డుకు ఎంపికై, పీఓ రాహుల్, సిఎం చేతుల మీదుగా ఆ అవార్డును అందుకోవటం గమనార్హం. ఇదిలా ఉండగా, భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్ 2024 పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నిర్వహించిన ఎన్నికల విధులకు గాను రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా "బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ "ను అందుకున్నారు.

**కోయ భాషాభిమానం**

కోయ భాషకు సముచిత గౌరవం ఇస్తూ, అధికారిక ఆహ్వాన పత్రికలు, ప్రశంసా పత్రాలను కోయ భాషలోనే రూపొందించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. దీనితోపాటు ఆయన స్వయంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో కోయ భాషలో మాట్లాడుతుండడం గమనార్హం.

**ఇలవేల్పుల పుస్తకం**

ఆదివాసి కోయ గిరిజన తెగలు పూజించే వారి పూర్వీకుల మరియు కుటుంబ దైవాల వివరాలను వెలుగులోకి తీసుకొచ్చారు పిఓ రాహుల్. ఇందుకోసం ఇలవేల్పుల పుస్తకాన్ని రూపొందించారు. తదుపరి తరాల కోసం వారి సంపన్న సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలు, ఆచారాలు మరియు మౌఖిక చరిత్రను భద్రపరచడం దీని ముఖ్య ఉద్దేశ్యం. పీ.ఓ మార్గదర్శకత్వంలో, గిరిజన పెద్దలు, సాంప్రదాయ పూజారుల సహకారంతో ఈ ప్రక్రియను చేపట్టారు. ఇందులో వందలాది గిరిజన ఇంటిపేర్లు, పవిత్ర పూజా స్థలాలు, కోయ సమాజపు సాంస్కృతిక పద్ధతులు పొందుపరచబడ్డాయి. ఈ పుస్తకం వివిధ గిరిజన తెగల మధ్య పరస్పర అవగాహన, సంబంధాలను పెంపొందించడానికి ఒక వేదికగా ఉపయోగ పడుతుంది. కోయ పూర్వీకులు, ఇలవేల్పుల వివరాలతో కూడిన పుస్తకాన్ని మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించి, గిరిజన చరిత్రను భావితరాలకు అందించారు.

**ఆర్థిక ప్రగతికి ‘భద్రగిరి మార్ట్’**

గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే లక్ష్యంతో భద్రాచలంలో ‘భద్రగిరి మార్ట్’ను ఏర్పాటు చేశారు. గిరిజన సేంద్రీయ ఉత్పత్తులను, గిరిజన మహిళలు తయారు చేస్తున్న వస్తువులు మరియు తినుబండారాలను పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెస్తూ, గిరిజన గృహాలకు ఆర్థిక భరోసానిచ్చే ఈ కేంద్రం నేడు గిరిజన ఉత్పాదకాలకు ప్రధాన వేదికగా మారింది.

**ఎవరెస్ట్ శిఖరం ఎక్కి జై రాహుల్ అని...**

పెనుబల్లి మండలం వి.ఎం బంజర్ గ్రామానికి చెందిన బి. మోతీ కుమార్ అనే గిరిజన యువకుడు ఎవరెస్ట్ మంచు కొండల నుండి పంపిన సందేశం నెట్టింట వైరల్ అయింది."సార్, గిరిజనుల సంక్షేమం కోసం మీరు పడుతున్న కష్టానికి ప్రతిఫలంగా, మీపై ఉన్న అభిమానంతో ఈ ఫ్లెక్సీని తీసుకొని వచ్చాను ధన్యవాదాలు అని ఆ యువకుడు సందేశం పంపించడం జరిగింది. ఒక ఐఏఎస్ అధికారి పట్ల గిరిజన యువతకు ఉన్న ఈ అచంచలమైన ప్రేమాభిమానాలు, ప్రజా సేవకు పారదర్శకమైన పాలన తోడైతే ఎలాంటి ఫలితాలు ఉంటాయో అనడానికి నిదర్శనం.

**దేశంలోనే ఉత్తమ ప్రాజెక్ట్ అధికారిగా...**

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా విశేష సేవలు అందించినందుకు గాను ఢిల్లీ విజ్ఞాన భవన్లో కార్యక్రమంలో దేశంలోనే ఉత్తమ ప్రాజెక్టు అధికారిగా అవార్డును, రూ.5 లక్షల నగదు పురస్కారాన్ని నీతి అయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్, ట్రైబల్ అఫైర్స్ మినిస్ట్రీస్ సెక్రటరీ రంజాన్ చోప్రా చేతుల మీదుగా పిఓ రాహుల్ అందుకోవటం విశేషం. ఈ ఘన కీర్తిని కొనియాడుతూ భద్రాచలం ఐటిడిఏ యూనిట్ అధికారులు ఇటీవల ‘ఆదివాసీ వికాస రథసారథి’ పురస్కారంతో సత్కరించారు. మ్యూజియం, మార్ట్ వంటి ఈ రెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను వరుస సంవత్సరాల్లో రాష్ట్ర గవర్నర్ల చేత ప్రారంభించటం ప్రత్యేక అంశంగా చెప్పవచ్చు, పీఓ బి.రాహుల్ నేతృత్వంలో గత రెండేళ్లుగా ఐటీడీఏ భద్రాచలం కేవలం ఒక ప్రభుత్వ కార్యాలయంగా కాకుండా, గిరిజన ప్రగతికి ఒక పట్టుగొమ్మగా రూపుదిద్దుకుందని చెప్పవచ్చు. రాహుల్ భవిష్యత్తులో సమాజహితం కోసం ఇంకా ఎన్నెన్నో గొప్ప పనులు చేయాలని ఆశిద్దాం.

# యాదగిరిగుట్టలో బిఎల్ఎ లకు అవగాహన సదస్సు...

- నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ప్రభుత్వ విప్.
- నీట్ పరీక్ష లీకేజీలతో లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం.
- విద్యార్థుల కొరకు రాహుల్ గాంధీ చాత్రింకి గుంజ్ కార్యక్రమం.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్య క్రమం పై బూత్ లెవల్ ఏజెంట్లు బిఎల్ఎల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు , డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడం , అనర్హుల పేర్ల తొలగింపు , వివరాల సవరణ వంటి అంశాలపై బిఎల్ఎలకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి మూల స్తంభమని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు క్షేత్ర స్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదు , చిరునామా మార్పులు , పేరు లేదా ఇతర వివరాల్లో ఉన్న తప్పులను సరిచేయించే ప్రక్రియలో బాధ్యతాయుతం గా వ్యవహరించాలని కోరారు. అలాగే , ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గ దర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయ వంతం చేయాలని తెలిపారు. పార్టీ శ్రేణులు , బిఎల్ఎలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని , ఓటు హక్కు వినియోగం పై ప్రతి కుటుంబానికి సమాచారం చేరవేయాలని సూచించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు , పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ "చాత్రింకి గుంజ్" కార్య క్రమాన్ని చేపట్టారు. అలాగే సీబీఎస్ఈ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన అవకతవకల కారణంగా ఎంతో మంది విద్యార్థులు తీవ్ర నిరాశకు గురై , కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. ప్రతి విద్యార్థికి న్యాయం జరగాలి. పరీక్షల నిర్వహణలో పారదర్శకత ఉండాలి. పేపర్ లీకేజీలకు శాశ్వతంగా చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ నెల 26వ తేదీన యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు చాత్రంలో నిర్వహించే "చాత్రింకి గుంజ్" కార్య క్రమంలో విద్యార్థులు , యువత , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు జిల్లా , మండల , నాయకులు , కార్యకర్తలు ప్రజా ప్రతి నిధులు , బిఎల్ఎలు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ అనంతరం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన సందేహాలను నాయకులు నివృత్తి చేసి , కార్యా చరణ పై మార్గనిర్దేశం చేశారు.

## మదర్ డైయిరిలో ప్రభుత్వ విప్ మీడియా సమావేశం...

- రైతులు తమ డెయిరీలను బలోపేతం చేయాలి.
- పాడి రైతులకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య పిలుపు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మదర్ డెయిరీలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రైతుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ డెయిరీ యాజ మాన్యం పని చేస్తున్నాయి. ప్రైవేట్ డెయిరీలకు పాలు పోయడం కంటే రైతుల సొంత డెయిరీలకు పాలు పోస్తే వచ్చే లాభాలు తిరిగి రైతులకే చేరుతాయి. అందుకే పాడి రైతులు తమ డెయిరీలను బలోపేతం చేయాలని కోరు తున్నామన్నారు. డెయిరీ అభివృద్ధి చెందితే రైతులకు మంచి ధరలతో పాటు బోనస్‌లు కూడా అందించే అవకాశం ఉంటుంది. నేను ఇక్కడ రైతులకు హామీ ఇస్తున్నాను. మనమంతా కలిసి ఒక్క సంవత్సరం పాటు మన డెయిరీని కాపాడుకుంటే రైతులకు మరిన్ని ప్రయోజనాలు అందుతాయి. ఇటీవల డెయిరీ బోర్డు డైరెక్టర్లతో చర్చలు జరిపాం. రోజుకు వెయ్యి లీటర్లకు పైగా పాలు సరఫరా చేసే సంఘాలకు ప్రతి లీటరుకు అదనంగా ఒక రూపాయి బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసు కున్నాం. అలాగే అధిక పరిమాణంలో పాలు పోసే రైతులకు కూడా అదనపు ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నాం. ఈ ఎండా కాలంలో పాల ఉత్పత్తి తగ్గినందున ప్రైవేట్ డెయిరీలు ఎక్కువ ధరలు ఇస్తున్నట్లు కనిపించవచ్చు. కానీ వర్షాకాలంలో పాల ఉత్పత్తి పెరిగినప్పుడు అదే ప్రైవేట్ సంస్థలు ధరలు తగ్గించే అవకాశం ఉంటుంది. అందువల్ల రైతులు తాత్కాలిక లాభాల కోసం కాకుండా దీర్ఘకాల ప్రయోజనాల కోసం తమ డెయిరీలకు మద్దతు ఇవ్వాలి. నల్లగొండ జిల్లా పాల ఉత్పత్తిదారులు ముఖ్యంగా తమ డెయిరీని బలోపేతం చేయాలని కోరారు. మన డెయిరీలు బల పడితే లాభాలు , బోనస్‌లు ఇతర ప్రయోజనాలు రైతులకే వస్తాయి. ఒక్క చుక్క పాలు కూడా బయటకు వెళ్లకుండా డెయిరీకి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. మూత పడిన పాల సేకరణ కేంద్రాలను తిరిగి ప్రారంభించడం , రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతోంది. ప్రజా ప్రతి నిధులు , అధికారులు , డెయిరీ సంఘాల నాయకులు అందరూ కలిసి డెయిరీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని లాభాలు , బోనస్‌లు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య హామీ ఇచ్చారు.

## ప్రజలు కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలి..!

- ఉచిత కంటి పరీక్షల శిబిరం
- (ఈ నెల 27,28 శని ఆదివారల్లో)
- ప్రజల అందత్వ నివారనే కేసీఆర్ సంకల్పం...!
- సర్పంచ్ మల్లారపు జో?స్న అరుణ్ కుమార్



**వీర్నపల్లి జూన్ 24 మన ప్రజావాణి:** మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సూచన మేరకు ఈనెల 27, 28 తేదీలలో శని ఆదివారల్లో నిర్వహించను న్న కేసీఆర్ కంటి వెలుగు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని వీర్నపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లారపు జో?స్న అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా, పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.ప్రజల కళ్లలో వెలుగు నింపడమే కేసీఆర్ సంకల్పం ఆ సంకల్పాన్ని ప్రతి ఇంటికి చేరవేయడం మన అందరి బాధ్యత అని తెలిపారు.కంటి వెలుగు ప్రజల ఆరోగ్యానికి కేసీఆర్ భరోసా అని ప్రజల కళ్లలో వెలుగు నింపడమే అని వీర్నపల్లి గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వర్షకాలం హౌసింగ్ బోర్డ్ కాలనీఅంబేద్కర్ కాలనీ నాయిని చెరువు పరిసరాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

- 6,22,30వ వార్డులను సందర్శించినమున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్







**జమ్మికుంట జూన్ 24 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలో ప్రస్తుతం కురుస్తున్నటువంటి వర్షాలకు గాను హౌసింగ్ బోర్డ్ కాలనీ,అంబేద్కర్ కాలనీ నాయిని చెరువు పరిసరాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ వర్షకాలం దృశ్య ప్రధాన సమస్య వరద నీరు వల్ల పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలు చేపట్టాలని తెలుపుతూ మా పాలకవర్గం అనునిత్యం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటామని పట్టణ ప్రజలకు వర్షకాలంలో ఇబ్బందులు ఏర్పడే టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పొనగంటి రాముచందా రాజు శ్రీపతి నరేష్ మంద రాజేష్ బోళ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు

## గంగమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 24 జూన్ 2026**రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బుధవారం శ్రీ గంగాదేవి, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మూలవాగులోని గంగమ్మ తల్లి ఆలయ ఆవరణలో అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గంగాదేవి అమ్మవారికి, రాజరాజేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో విప్ ఆది శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.అనంతరం విప్ మాట్లాడుతూ గంగాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేములవాడ రాజన్న క్షేత్ర మహిమ దేశవ్యాప్తంగా మరింత విస్తరించాలని, భక్తులందరికీ స్వామివారి కృప ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు...దివ్య కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు...కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, గంగపుత్ర సంఘం ప్రతినిధులు పంపరి శంకర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్..జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష...

- ఎయిమ్స్ లో రిఫరల్ వ్యవస్థ ద్వారా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా జూన్ 24**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఎయిమ్స్ బీబీనగర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు , ఎయిమ్స్ బీబీనగర్ మధ్య సమర్థవంతమైన రిఫరల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన ప్రజలకు మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందు కు అవసరమైన చర్యల పై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కార్డియాలజీ , నెఫ్రాలజీ , క్యాన్సర్ చికిత్స వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు , గర్భిణీలకు 'ఏఎన్సి' ప్రత్యేక వైద్య సేవలు , రోడ్డు ప్రమాదాల అత్యవసర వైద్య సేవలు , క్రిటికల్ కేర్ యూనిట్ , సాధారణ డయాగ్నస్టిక్ సేవలు , స్కానింగ్ సదు పాయాలు , బ్లడ్ బ్యాంక్ సేవలు , ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సేవల విస్తరణ తదితర అంశాల పై విస్తృతంగా చర్చించారు.ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ఎయిమ్స్‌కు రిఫర్ చేయబడే రోగుల సమన్వయం కోసం ప్రతి ఆసుపత్రిలో లైజన్ అధికారులను నియమించు కోవలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే ఎయిమ్స్ తరపున జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో కూడా ఒక లైజన్ అధికారిని నియమించి రోగులకు అవసరమైన సహకారం అందించాలని ఆదే శించారు. ఎయిమ్స్‌లో అందుబాటులో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఓపీ సేవలు , చికిత్సా సదు పాయాలు , హైరిస్క్ గర్భిణీలకు అందించే వైద్య సేవలు , రిఫరల్ విధానాల పై సమావేశంలో చర్చించారు. అలాగే ఎయిమ్స్ అందిస్తున్న "సంజీవిని" టెలిమెడిసిన్ సేవల ద్వారా నిపుణుల వైద్య సలహాలు పొంద వచ్చని వివరించారు.ప్రజలకు ఉపయోగకరంగా ఉండే "స్వస్తి" యాప్‌ను మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని , ఎయిమ్స్ ఆసుపత్రికి 500 మీటర్ల పరిధిలో ఉన్నప్పుడు ఓపీ టోకెన్‌ను ముందుగానే బుక్ చేసు కోవడం ద్వారా వేగవంత మైన ఓపీ సేవలు పొంద వచ్చని తెలిపారు.ఎయిమ్స్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖల సమన్వయం తో యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలకు మరింత నాణ్యమైన , విస్తృత వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. మనోహర్ , ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కొండల్ రెడ్డి , డీసీహెచ్ఎస్ డా. సూర్యశ్రీ రావు , ఎయిమ్స్ ప్రొఫెసర్లు , వైద్యులు , జిల్లా ప్రోగ్రామ్ అధికారులు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రజక వాషర్‌మెన్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ దాసరిరాజు అజయ్ కుమార్ ను

- మర్యాదపూర్వకంగా కలిసినజిల్లా యూత్ జనరల్ సెక్రటరీ పర్లపెల్లినాగరాజు



**జమ్మికుంట జూన్ 24 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర రజక వాషర్‌మెన్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ డా దాసరిరాజు అజయ్ కుమార్ ని కరీంనగర్.జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ పర్లపెల్లినాగరాజు హైదరాబాద్.లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా పర్లపెల్లి నాగరాజు మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా ప్రారంభం అయి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పని చేసిన వారి పని తీరును గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అజయ్ ని తెలంగాణ రాష్ట్ర రజక (వాషర్మెన్) కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు వారు రజక సంక్షేమం వారి అభివృద్ధి కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రజక వర్గాల సంక్షేమానికి ఆయన మరింత కృషి చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు

## సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా తప్పేట శంకర్, వైస్ చైర్మన్‌గా కాటం కిషన్ నియామకం



**నంగునూరు, జూన్ 24:**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా తప్పేట శంకర్, వైస్ చైర్మన్‌గా కాటం కిషన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీతో పాటు ఎస్సీ డిపార్ట్మెంట్‌ను గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సామాజిక న్యాయం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎస్సీ డిపార్ట్మెంట్ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.నూతనంగా నియమితులైన నంగునూరు మండలం కు చెందిన తప్పేట శంకర్, కాటం కిషన్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ నియామకానికి సహకరించిన వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, మైనంపల్లి హన్మంతరావు, గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కొమ్ము విజయ్, పట్టణ కౌన్సిలర్లు సాకి ఆనంద్, అలకుంట మహేందర్, నంగునూరు, చిన్నకోడూరు మండలాల ఏఎంసీ చైర్మన్లు దేవులపల్లి యాదగిరి , మీసం మహేందర్ యాదవ్‌తో పాటు పలువురు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జిల్లాలో పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ నియామకాల పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన పదవిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్యాంప్ ఆఫీసు లో ఆఫీస్ ఇంచార్జ్ వంశీ కి మెమోరండం ఇవ్వడం జరిగింది యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్



**జమ్మికుంట జూన్ 24 (ప్రజావాణి)**తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ హుజురాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న పంచాయతీ కార్మికుల ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదనికార్మికులకు ఎ ఒక్క అన పైస జీతం పెంచలేదని కనీసం గతం లోలాగా ప్రతినెల వేతనాలు కూడా ఇవ్వడం లేదని ఇస్తున్న అతి తక్కువ వేతనం 9,500 ? లు కూడా ప్రతి నెల ఇవ్వకుండా నెలల తరబడి బకాయిలు పెడుతూ చెల్లిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆరోపించారువెంటనే పంచాయతీ కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వేతనాలు పెంచాలని పర్మెంటు చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లో జమ చేయాలని కార్మికులందరి రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కార్మికులందరికీ పిఎఫ్ ఇఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం అందించాలని ఈ యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలనిఇప్పటికే యూనియన్ ఆధ్వర్యంలో అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి సమస్యలు విన్నవించుకున్నప్పటికీ పరిష్కరించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందని ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం స్పందించకపోతే కార్మికులు మరో నిరవధిక సమ్మె పోరాటానికి సన్నద్ధమవుతారని దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని తెలిపారుఈ కార్యక్రమంలో యూనియన్ హుజురాబాద్ మండల కార్యదర్శి చొప్పదండి బిక్షపతి నాయకులు భోగం రామస్వామి ఇమ్మడి రాజు శ్రీకాంత్ రాచపల్లి వంశీ దేవునూరి లింగయ్య, రవి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలను ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి..

● డాక్టర్ రవీందర్ మెడికల్ ఆఫీసర్



**నడికూడ,జూన్ 24(ప్రజా వాణి ):** మండలం నర్సక్క పల్లె గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు ఒకటి రెండు మూడు నాలుగు సెంటర్లను ఆర్బిఎస్కే పరకాలిటీ బి సందర్శించారు.అంబేద్కర్ కాలనీ అంగన్వాడి కేంద్రం2 లో డాక్టర్ రవీందర్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగిన జీరో నుండి ఆరు సంవత్సరాల పిల్లలు గర్భిణీ స్త్రీలను ఆరోగ్య పరీక్షలు చేసేవారికి సంబంధించిన వివరాలను తెలియజేశారు పిల్లలకు ఆరోగ్యం పై అవగాహన సలహాలు సూచనలు తెలియజేశారు పౌష్టికాహారంతో ఆరోగ్యమును మెరుగుపడుతుందని అన్నారు.సెంటర్లలో అందించే పౌష్టికాహారాన్ని ప్రతిరోజు తీసుకోవాలని తెలిపారు వర్షాలు మొదలయ్యాయి పిల్లలకు కాచి చల్లార్చిన నీటిని అందించాలన్నారు పిల్లలకు ప్రత్యేకమైన శ్రద్ధతో పరీక్షించి తగు సూచనలు అందించారు వారి వారి తల్లిదండ్రులతో వివరాలను వివరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి మెడికల్ ఆఫీసర్ బి బోసు బాబు ఫార్మసీ ఆఫీసర్ కే కవిత ఏఎన్ఎం హెచ్ఎం నర్సింహారెడ్డి అంగన్వాడి టీచర్లు పి సరిత కె సుప్రియ బి రజిని కుమారి ఏమో లక్ష్మి ఆయా రాధ వనజ ముత్యాలు రమ పిల్లలు తల్లులు పాల్గొని విజయవంతం చేశారు

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

● తిరుపతమ్మ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించిన



**జమ్మికుంట జూన్ 23 (ప్రజావాణి)** తెలంగాణ పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించగా నేడు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామనికి వెళ్లి తిరుపతమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పించి సత్యనారాయణ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఎస్ టి యురాష్ట్ర అధ్యక్షుడు సదానందం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్.జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గజ్జి ఐలయ్య,మాధరపు రత్నాకర్ గౌడ్ తదితరులు

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘు నాథపురం గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే అయిలయ్యకు ఆలయ అర్చకులు , కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు , అర్చనలు నిర్వహించారు. గర్భగుడిలో నెలకొన్న శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సుభిక్షానికి ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయంలోని శ్రీదేవి , భూదేవి సమేత కళ్యాణ మూర్తులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్య క్రమంలో భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం




**వీర్నపల్లి జూన్ 24 ప్రజావాణి:** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో 6,7,8 తరగతులకు బోధించుటకు సోషల్ 9 ,10 తరగతులకు ఇంటర్మీడియట్ తరగతులకు బోధించుటకు తెలుగు సబ్జెక్టులకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు సమర్పించాల్సిందిగా ప్రిన్సిపల్ డాక్టర్ కే అశోక్ తెలియజేశారు అర్హతలు టిజిటి సోషల్ సబ్జెక్టు గాను సంబంధిత సబ్జెక్ట్ లో డిగ్రీ, బీఎడ్,టెట్ అర్హతలు కలిగి ఉండాలి పిజిటి తెలుగు సబ్జెక్టుకులను ఎంఏ తెలుగు బి.ఎడ్ ఆసక్తిగల అభ్యర్థులు తేదీ 27.06.2026 శనివారం ఉదయం 10 గంటలకు వీర్నపల్లి మోడల్ స్కూల్లో సర్టిఫికెట్స్ తో పాటు డెమో క్లాసు కి హాజరు కావాల్సిందిగా పత్రిక ప్రకటనలో కోరనైనది

# ఎమ్మెల్యే సహకారంతో వార్డు అభివృద్ధి

● మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్ కుమార్



**పరకాల జూన్ 24 (ప్రజా వాణి )**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 3 వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు 3వ వార్డు మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్ కుమార్ తెలిపారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తయ్యాయని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూడో వార్డులోని రోడ్లు, డ్రైనేజీ సమస్యలను అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఆరోపించారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా పురపాలక సంఘం టఫ్ఐడీసీ టీయుఎఫ్ఐడిసి నిధులు కేటాయించి సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాన్ని పూర్తి చేసిందన్నారు.ఈ సందర్భంగా మూడో వార్డు ప్రజల తరపున కాంగ్రెస్ ప్రభుత్వానికి సంతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దాన ప్రాంతనిస్వార్థ జననేత అభివృద్ధికి మారు పేరు స్వర్గీయ హనుమంతు అప్పయ్య దొర..

- ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన హనుమంతు అప్పయ్య దొర
- రాజకీయాలకు అతీతంగా అబివృద్ధి కోసము నిత్యము కృషి చేసిన మాజీ పార్లమెంటు సభ్యుడు స్వర్గీయ అప్పయ్య దొర
- స్వర్గీయ తెలుగు దేశము ముఖ్య మంత్రి నంద మూరీ ఎన్టీ రామారావుకు సన్నిహితుడు అప్పయ్య దొర
- స్వర్గీయ ఎన్టీఆర్ అప్పయ్య దొర కు మంత్రి పదవీ ఇచ్చిన తృణ ప్రాయంగా తిరస్కరణ చేసిన "దొర ",
- నక్సల్బరీ పోరులో అరెస్ట్ అయిన విప్లవ వీరులకు అనుకూలంగా న్యాయం కోసము పోరాడిన అడ్వకేట్ అప్పయ్య దొర
- నిస్వార్థ ప్రజా సేవకుడు, ప్రజా నేత మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్య స్పష్టం అభిమానులు ..
- ఆనాటి ఇండియా టుడే పత్రిక లో నిజాలు వెల్లడి చేసిన హనుమంతు అప్పయ్య గారు





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో పేద మధ్యతరగతి ప్రజలు ప్రజా నేత పార్లమెంటు సభ్యులు మాజీ స్వర్గీయ అప్పయ్య దొర ప్రజా దొర స్వర్గీయ హనుమంతు అప్పయ్య దొర గారి సేవలుపై ఆయన అభిమానులు వివరాలు వెల్లడి చేశారు. స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ నందమూరి తారక రామారావు కు అత్యంత సన్నిహితుడు అప్పయ్య దొర అని చెప్పక తప్పదు. నక్సల్బరీ పోరులో ఆర్టిస్ట్ అయిన విప్లవ వీరులకు అనుకూలంగా న్యాయం కోసం పోరాడిన ఘనత అప్పయ్య దొర కె దక్కుతుంది. స్వర్గీయ హనుమంతు అప్పయ్య దొర 50 సంవత్సరాల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో నీతి నిజాయితీలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. పంచాయతీ సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంట్‌గా, ఎమ్మెల్యే గా, ఎంపీ గా పనిచేసి ఆ పదవులకే వన్నె తెచ్చిన గొప్ప నిష్కలంక ప్రజానాయకులు స్వర్గీయ అప్పయ్య దొర అని చెప్పక తప్పదు. అయన ఎమ్మెల్యే ఉన్న 2004 నుండి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే పనిచేశారు. ఆ కాలంలో ఎన్నో ప్రజహిత కార్యక్రమాల్లో భాగంగా మూడు వంతెనలకు అంకురార్పణ చేశారు.మూడు వంతెనలకు దొర దూరదృష్టి తో ఆయన హయాంలో. చేసిన ఆఫ్ షోర్ ప్రాజెక్ట్‌తో సహా అనేక ప్రజాహిత కార్యక్రమాల్లో ఈ ప్రాంతానికి అత్యంత అవసరమైన ప్రాజెక్టులకు రూపకల్పన జరిగింది.బెండి గడ్డ వంతెన బెండి రైల్వే గేట్ ఫ్లైఓవర్ కాశీబుగ్గ రైల్వే ఫ్లైఓవర్ బెండి గడ్డ వంతెన కోసం దొరఎమ్మెల్యే గా ఉన్న రోజుల్లో హైదరాబాద్ నుండి చీఫ్ ఇంజనీర్ దొరగారి ఇంటికి వచ్చారు. ఒక్క బెండి గడ్డకు 2-3 కోట్లు సరిపోతుందని, కానీ తన పరిధిలో మంజూరుకు కనీసం 30 కోట్లు దాటాలని చీఫ్ ఇంజనీర్ చెప్పారు.వెంటనే దొర ఆలోచించి బెండి గడ్డ బ్రిడ్జితో పాటు "కాశీబుగ్గ, బెండి రైల్వే గేట్ ఫ్లైఓవర్స్ ఉన్నాయి. నిత్యం వేలాది మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాటిని కూడా పరిశీలించండి" అని సూచించారు.లంచ్ తర్వాత దొర, చీఫ్ ఇంజనీర్ కలిసి కాశీబుగ్గ, బెండి రైల్వే గేట్‌లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆ మూడు ప్రాజెక్టులకు కలిపి 30 కోట్ల అంచనా వ్యయంతో ఎస్టిమేట్లు, పేపర్ వర్క్ మొదలుపెట్టమని చీఫ్ ఇంజనీర్ చెప్పారు దొర ఆ తర్వాత ఎస్టిమేట్లు తయారుచేస్తూ దొర హైదరాబాద్‌లోని సంబంధిత కార్యాలయానికి అనేకసార్లు వెళ్లారు. ఆ కార్యాలయం 4వ అంతస్తులో ఉండేది, లిఫ్ట్ లేదు. నాలుగు అంతస్తులు ఎక్కి దిగుతూ ఫైళ్ళు పట్టుకుని తిరిగారు. ఆయన వ్యక్తిగత సహాయకుడు, చినబాడం వాసి ఫైల్స్ పట్టుకుని దొరకు. సంహారము చేశారు. ఆయన శిక్రీములో.ఉన్నప్పుడే బెండి గడ్డ వంతెన పూర్తయింది. బెండి రైల్వే ఫ్లైఓవర ర్ కూడా ఆల్మోస్ట్ పూర్తయింది. కాశీబుగ్గ ఫ్లైఓవర్ నిర్మాణ దశలోకి వచ్చింది. తాను చేసిన పనుల గురించి ఏనాడూ గొప్పగా చెప్పుకునేవారు కాదు.

అభిమానుల కృతజ్ఞతనందిగాం మండలంలోని దొరగారి అభిమానులు ఆయన విగ్రహం తయారుచేయించారు. దొరగారి కృషి వలన అప్పటికే నిర్మితం అయిన బెండి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ముందు దొరగారి గౌరవార్థం ఆయన శిలా విగ్రహం ప్రతిష్ఠించడం చాలా సముచితం అని, ఇది ఆయన ఈ ప్రాంతవాసులకు చేసిన సేవలకు గుర్తింపుగా ఉంటుందని అప్పయ్య దొర గారి అభిమానులు భావించి విగ్రహాన్ని బెండి ఫ్లైఓవర్ ముందు ప్రతిష్ఠించడం జరిగింది నందిగాం, పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు మధ్యన, దొర సాధించిన బెండి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జివద్ద దొరగారి స్వగ్రామం బెండి వెళ్లే మార్గంలో ఉంది.కాశీబుగ్గ రైల్వే ఫ్లైఓవర్ కాశీబుగ్గలోని మూడు రోడ్ల కూడలిలో మొదలవుతుంది. ఆ కూడలిలో దొరగారి విగ్రహం ప్రతిష్ఠించాలనేది దొరగారి అభిమానుల అభిమతం, ఆకాంక్ష.

ఈ ప్రాంత ప్రజల, దొర అభిమానుల డిమాండ్

ఆ మూడు రోడ్ల కూడలిలో దివంగత అప్పయ్య దొర గారి విగ్రహాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రతిష్ఠించాలి. ఆయన సాధించిన కాశీబుగ్గ ఫ్లైఓవర్‌ను లి"హనుమంతు అప్పయ్య దొర ఫ్లైఓవర్లు గా అధికారికంగా నామకరణం చేయాలి.స్వర్గీయ హనుమంతు అప్పయ్య దొర గారికి జంటపట్టణాలతో 50 సంవత్సరాల సుదీర్ఘ అవినాభావ సంబంధం ఉంది.ఈ ప్రాంతానికి సీనియర్ అడ్వకేట్ గా, సామాజికవేత్తగా, రాజకీయవేత్తగా ప్రజలకు సుదీర్ఘమైన సేవలందించిన స్వర్గీయ హనుమంతు అప్పయ్యదొరకు గుర్తుంచుకోవాలి, గౌరవించుకోవాలి.ఇది ఆయన సేవలకు గుర్తుగా, ఈ ప్రాంత ప్రజలు ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం అవుతుంది.



స్వర్గీయ హనుమంతు అప్పయ్య దొర గారు పదవి కోసం కాకుండా ప్రజల సమస్యల కోసం పనిచేశారు. ఆయన దూరదృష్టి, పట్టుదల వల్లే నేడు కాశీబుగ్గ, బెండి ప్రజలు రైల్వే గేట్ల కష్టాల నుండి విముక్తి పొందారు. ఆయన సేవలను భావితరాలు గుర్తుంచుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము

# మహిళా సాధికారత తెలుగు అసోసియేషన్ మండల కోఆర్డినేటర్ గా చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి

● హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పేద వెనకబడిన మహిళల అభివృద్దే లక్ష్యంగా




**జమ్మికుంట జూన్ 24 (ప్రజావాణి)**మహిళల అభివృద్దే ధ్యేయంగా స్థాపించిన సంస్థ మహిళా ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్, గత నలభై సంవత్సరాలుగా హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పేద వెనకబడిన మహిళల అభివృద్దే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు ఆసుపత్రులులైబ్రరీలు కట్టించి సేవ చేస్తున్నారు.అదే ఉద్దేశంతో ఇపుడు మన రాష్ట్రంలోని మహిళల విద్యవైద్యం ఆర్థికంగాసామాజికంగా సేవా రంగాలలో ఎదగాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థకు మన హుజురాబాద్ మండల కోఆర్డినేటర్‌గా విద్యావంతురాలు చెల్పూర్ గ్రామ సర్పంచ్.సమాజ సేవ చేయాలనే సంకల్పం కలిగిన వ్యక్తి వంతడుపుల కస్తూరిని ఎంపిక చేయడం జరిగిందిఈ రోజు హైదరాబాద్ పట్టణంలోని జూబ్లీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఒక రోజు అవగాహన సదస్సుకు సర్పంచ్ హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమనికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శిక్షణ కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని,మహిళల అభివృద్ధికోసం చక్కటి వేదికను ఏర్పాటు చేసిన ఝాన్సీ రెడ్డిని అభినందిస్తూ కోఆర్డినేటర్ అందరు సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ మన హుజురాబాద్ మండలంలో చదువుకోవటంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ప్రతి అమ్మాయికి చేయూత ఇస్తానుఅలాగే ప్రతి మహిళ అన్ని రంగాలలో ఎదగడానికి నా వంతు కృషి చేస్తానిమహిళలకు ఏ ఆపద వచ్చిన ముందుంటా అని తెలియజేశారు. కోఆర్డినేటర్ గా ఎన్నికైన సర్పంచ్ కస్తూరిని మండల నాయకులుప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు

# బంగారు పుష్పాలతో స్వర్ణగిరీషునికి అష్టదళ పాదపద్మార్చన...

- అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణం.
- శోభాయమానంగా వెంకన్న స్వామికి తీరు వీది ఉత్సవ సేవ.
- దీప కాంతుల నడుమ భక్తులకు దర్శనమిచ్చిన శ్రీనివాసుడు.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24**తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధ వారం రోజు ఉదయం 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పద్మార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రదాన ఆర్చకులు దిట్టకవి శ్రవణా చార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 5:45 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థంను బంగారు బావి నుండి శ్రద్ధాభక్తులతో తీసుకు వచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో , పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయ మానంగా అలంకరించి , వేయి నామాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. సకల దోష నివారణార్థం ఆలయ అర్చకులు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదార విందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవను నిర్వహించారు. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లయ్యారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 గంటలకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు శ్రీ స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# దిగజారుడు రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే

- పరకాలలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధియే
- ధర్మారెడ్డి,పోచంపల్లి ని విమర్శించడం సరికాదు
- వరంగల్ ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాంబారి సమ్మారావు



**పరకాల జూన్ 24 (ప్రజా వాణి )**బిఆర్ఎస్ ను సూటిగా ఎదుర్కొనే దమ్ములేక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మా రావు మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని ఎఫ్ జె గార్డెన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 30 నెలలుగా అవినీతికి తెరలేపిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా లతోపాటు రైతు సాగుచేసే పంటలకు నీరు అందించకుండా రైతులను అరిగోస పెడుతుందన్నారు. కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతుల పంటలకు సాగునీరు అందించి రైతులను సంక్షేమం వైపు నడిపించారన్నారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని, పోచంపల్లి ఫౌండేషన్ ను విమర్శించడం సరికాదని, పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అనంతరం టెక్స్టైల్ పార్కుల్లో ఉద్యోగాల అవకాశాలు ఇప్పించుటకై ఫౌండేషన్ శిక్షణ కేంద్రాలు నడుస్తుంటే వాటిపై దుష్ప్రచారం చేయడం రేవూరి అవగాహన రహితమని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందుతుంటే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఓర్వలేక పోతున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మెగా టెక్స్టైల్ పార్కుకు 1300 ఎకరాల భూ సేకరణ, పరకాల పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, పరకాల ఆర్డిఓ, తహసీల్దార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణాలు, పాత కూరగాయల మార్కెట్ అభివృద్ధి , తాగునీటికై పట్టణంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల నిర్మాణాలు, పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నూతన నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి 30 నెలలుగా పరకాలలో చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని సాంబారి సమ్మారావు సవాల్ విసిరారు.పట్టణంలోని దామెరచెరువు, మండలంలోని గ్రామాలలో చెరువుల నుండి మొరం దోపిడీ, ఇసుక అక్రమంగా రవాణాలతో అక్రమంగా సంపాదించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని సమ్మారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి,పరకాల మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గురిజపల్లి ప్రకాష్ రావు, చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏకు బొబ్బిలి,బొచ్చు కరుణాకర్, వాడికారి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, బీఎల్ఏల శిక్షణ కార్యక్రమం





**మంథని నియోజక వర్గం, జూన్ 24 ప్రజావాణి:** మంథని పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్‌లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు.ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని, రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటరు నమోదు విషయంలో అప్రమత్తంగా ఉండాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంతలో కూరగాయలు కొనుగోలు చేసిన ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రం లోని అంగడి సంతను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి సంతలో తిరుగుతూ వారి సమస్యలను , అవసరా లను అడిగి తెలుసు కున్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు కూరగాయల మార్కెట్ ప్రాంతంలో తగినంత వెలుతురు లేక పోవడంతో వ్యాపారులు , కొనుగోలుదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన బీర్ల అయిలయ్య మార్కెట్‌లో అవసరమైన వీధి లైట్లు (స్ట్రీట్ లైట్లు) ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన స్వయంగా అంగడి సంతలో కూరగాయలు కొనుగోలు చేసి సాధారణ ప్రజలతో మమేక మయ్యారు. సంతలో ఉన్న వ్యాపారులు , మహిళలు , రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసు కున్నారు. తర్వాత ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడిన బీర్ల అయిలయ్య , రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం సక్రమంగా అందు తున్నదా..లేదా అనే విషయాన్ని అడిగి తెలుసు కున్నారు. పథకం అమలుపై మహిళల అభిప్రాయాలను స్వయంగా విని , సేవల నాణ్యతపై వివరాలు సేకరించారు.







ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. స్థానికులు కూడా ఆయన సంత సందర్శన పై హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని వెంటనే పూర్తిచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్



**పరకాల జూన్ 24( ప్రజా వాణి )**పరకాల పట్టణంలోని డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని వెంటనే పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ డిమాండ్ చేశారు.బుదవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడుకళ్యాణ్ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం డిగ్రీ కళాశాల భవనం పనులు ప్రారంభించినా నేటికీ అందుబాటులోకి తీసుకురాకపోవడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనమన్నారు. ఇంటర్ కాలేజీనే షిఫ్టింగ్ పద్ధతిన డిగ్రీ తరగతులు నిర్వహిస్తున్నారని, సరిపడా తరగతి గదులులేక విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యుడు బొచ్చు హేమంత్ పట్టణ ఉపాధ్యక్షుడు అజయ్, సహాయ కార్యదర్శి వినయ్ విష్ణు, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో బిఎల్ఎల సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 24**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్య క్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు బిఎల్ఎ కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు , డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడం , అనర్హుల పేర్ల తొలగింపు , వివరాల సవరణ వంటి అంశాలపై బిఎల్ఎలకు సమగ్ర




అవగాహన కల్పించారు.నీట్ పరీక్ష లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ "చాత్రింకి గుంజ్" కార్య క్రమాన్ని చేపట్టారు.

అలాగే సీబీఎస్ఈ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన అవకతవకల కారణంగా ఎంతో మంది విద్యార్థులు తీవ్ర నిరాశకు గురై ఆత్మ హత్యలకు పాల్పడ్డారు. ప్రతి విద్యార్థికి న్యాయం జరగాలి , పరీక్షల నిర్వహణలో పారదర్శకత , పేపర్ లీకేజీలకు శాశ్వతం గా చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. అందుకే ఈ నెల 26న యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు చాత్రంలో నిర్వహించే "చాత్రింకి గుంజ్" కార్య క్రమంలో విద్యార్థులు , యువత , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు







**చెన్నారావుపేట జూన్ 24 ప్రజావాణి :**మండల కేంద్రంలో బుధవారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అడుప రమేష్ ఆధ్వర్యంలో కుల బంధువులంతా కలిసి పెద్దమ్మ తల్లి బోనాల పండుగను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, సకాలంలో వర్షాలు కురవాలని, రైతన్నలను చల్లగా చూడాలని వేడుకున్నారు. చల్లని మనసుతో స్వచ్ఛమైన కోరికలు కోరుకుంటే పెద్దమ్మ తల్లి తప్పక నెరవేరుస్తుందని ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అడుప రమేష్ అన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ ఆర్సీ పొల్యూషన్ సర్టిఫికెట్ ల తదితర పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని
- పట్టణసీఐ రామకృష్ణ గౌడ్

**జమ్మికుంట జూన్ 24 (ప్రజావాణి)** మద్యంసేవించి వాహనాలు నడపడంవల్లరోడ్డుప్రమాదాలుజరిగేఅవకాశాలుఎక్కువగాఉంటాయ ని ప్రజలుతప్పనిసరిగాట్రాఫిక్.నిబంధనలుపాటించాలనిపట్టణసీఐ తెలిపారువాహనదారులుమద్యంసేవించివాహనాలునడపకూడదని సూచించారుమద్యంసేవించివాహనాలునడిపితేచట్టపరమైనచర్యలు



తీసుకుంటామనిహెచ్చరించారుఅలాగేవాహనాలకుసంబంధించిన అన్ని ధ్రువపత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ ఆర్సీ పొల్యూషన్ సర్టిఫికెట్ తదితర పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారుసరైన పత్రాలు లేకుండావాహనాలునడిపే వారిపై కూడా మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారుప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాలను నివారించా లని పట్టణ సీఐ విజ్ఞప్తి చేశారుఈ సందర్భంగా ఆయన వెంట ఎస్సై రవి ఏఎస్ఐ సంపత్ పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వినయ్ కుమార్ రెడ్డిని కలిసిన వివిధ సంఘాల ప్రతినిధులు"



**ఆర్మూర్ టౌన్, జూన్ 24(ప్రజావాణి):** ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి ని బుధవారం రోజున గౌడ సంఘం, వీడీసీ సంఘం, దేవాంగ సంఘాల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వారిని కోరారు.ఆరవ వార్డ్ కౌన్సిలర్ షేర్ల మమత గంగాధర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సంఘాల ప్రతినిధులు గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం, వీడీసీ సంఘం, దేవాంగ సంఘాలకు చెందిన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- బరంగ్ ఎడ్గి గ్రామంలో పరిశుభ్రత పనులను పరిశీలించిన అధికారులు



**ప్రజావాణి ప్రతినిధి బీర్కూర్ :**బరంగ్ ఎడ్గి గ్రామంలో సర్పంచ్ అనిల్ కుమార్ రెంజర్ల గారి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగంగా మురికి కాలువల శు భ్రపరిచే పనులను మంగళవారం అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన డీఎల్పీవో ప్రసాద్ గారు, ఎంపీవో మహబూబ్ గారు జరుగుతున్న పనులను పరిశీలించి, గ్రామంలో పరిశుభ్రతను మరింత మెరుగుపరిచే దిశగా అవసరమైన సూచనలు చేశారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గురునాథ్, కరోబరి పర్వయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొని పరిశుభ్రత కార్యక్రమానికి సహకారం అందించారు.గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ మురికి కాలువలను శు భ్రపరచడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ అనిల్ కుమార్ రెంజర్ల తెలిపారు.

# డ్రగ్స్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా వినూత్న కార్యక్రమాలు

- యువత,విద్యార్థులు భారీగా పాల్గొనాలి
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,జూన్ 24:** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో,జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "డ్రగ్స్ అవేర్‌నెస్ వీక్"కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది.ఈ కార్యక్రమాల్లో భాగంగా 25.06.2026 తేదీన వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్ నందు డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పే ఉద్దేశ్యంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడుతుంది.ఈ టోర్నమెంట్‌లో పోలీస్ టీమ్, ప్రెస్ టీమ్,డాక్టర్స్ టీమ్,అడ్వకేట్స్ టీమ్,కలెక్టర్ కార్యాలయ టీమ్ మరియు మున్సిపల్ కార్యాలయ టీమ్‌లు పాల్గొంటాయి.అలాగే 26.06.2026 తేదీన బ్లాక్ గ్రౌండ్ నందు ఏరోబిక్స్,జుంబా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 2కే రన్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంపొందించడంతో పాటు డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చైతన్యం కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఉంది.

# ఎల్లయ్య మృతీ బాధకరం

- మృతుని కుటుంబాన్ని పరామర్శించిన షేక్ చాంద్ మియా



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 24:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వరికుప్పల ఎల్లయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు షేక్ చాంద్ మియా అన్నారు. కీతవారిగూడెం గ్రామం, వడ్డెర కాలనికి చెందిన వరికుప్పల ఎల్లయ్య ఈ రోజు తెల్లవారుజామున గుండెపోటుతో హఠాత్తుగా మరణించిన విషయం తెలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని,అలాగే ప్రభుత్వం ద్వారా అందే సహాయ సహకారాలను పొందేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. "ఎల్లయ్య మరణం కుటుంబానికి తీరని లోటు. ఈ బాధాకర సమయంలో మేమంతా వారి కుటుంబానికి అండగా నిలుస్తాము. ప్రభుత్వం నుండి లభించే సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా కృషి చేస్తాము" అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు సభ్యులు బండారు సైదులు 7వ వార్డు సభ్యులు ఎస్.కే. మీరా , వరికుప్పల శ్రీను , లక్ష్మయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మీ భర్తదే పెత్తనమా - ఇలా చేయాలంటున్న నిపుణులు!



భార్యాభర్తల్లో ఇద్దరూ సమానమే. కానీ, కొంతమంది భర్తలు తమ భార్యలపై అన్ని విషయాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి వారిని'చాశ్రీజూష్ట్రు ఎబంఘ్మఅ అని అంటారు. అయితే, ఇలాంటి వాళ్లతో గొడవకు దిగకుండా, అదే సమయంలో ఆత్మ గౌరవాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!నచ్చజెప్పండి : దంపతుల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుందట. ఆధిపత్యం ప్రదర్శించే భర్త విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. అయితే, ఎదుటి వ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదని చెబుతున్నారు. అందుకే, తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు వెళ్లి.. తన ప్రవర్తన వల్ల మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పాలని సూచిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య జరిగే గొడవల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అలాగే, వారు అలా ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా ప్రేమ పూర్వకంగానే అడిగి తెలుసుకోవాలని చెబుతున్నారు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చ నెమ్మదిగానైనా మీ భాగస్వామిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉందంటున్నారు.రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే – ముఖం అందంగా మెరిసిపోతుందట! ఆధారపడద్దు : ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే.. వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలా మంది భర్తలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తుంటారు. ఈ క్రమంలో తమ భార్యలను తక్కువ చేసి మాట్లాడటం, చూడటం లాంటివి చేస్తుంటారు. వాళ్ల అభిప్రాయాలను, నిర్ణయాలను ఏ మాత్రం లెక్క చేయారు. ఇలాంటి భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధను ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతుంటారు చాలా మంది. ఇలాంటప్పుడు.. మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని మీరు నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. మీ చదువు, ట్యాలెంట్?కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయమంటున్నారు. ఇందుకు మీ భర్త అడ్డుపడినట్లయితే.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం రెట్టింపవుతాయని పేర్కొంటున్నారు. ఇది పరోక్షంగా అనుబంధానికి మేలు చేస్తుందని తెలియజేస్తున్నారు.ఆఖరి ప్రయత్నంగా : ఎదుటివారు తమను తక్కువ చేసి చూస్తున్నారంటే.. కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని, ఎంత ప్రయత్నించినా వాళ్లు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవకు దిగడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇలా చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జటిలమవుతుందని చెబుతున్నారు. కాబట్టి, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా ఇద్దరూ కలిసి మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్?కి వెళ్లాలని సూచిస్తున్నారు. తద్వారా, మీ భర్త ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని, వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం వంటివి చేస్తారట. దీనివల్ల కొంత వరకు ఫలితం ఉండచ్చని చెబుతున్నారు.

# వేంకటేశుని నామస్మరణతో 32 వేల సంకీర్తనల- భక్తి సాగరంలో అమృతధారగా అన్నమయ్య జీవితం

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే!' అంట ఈ చరాచర సృష్టి మొత్తం వ్యాపించి ఉన్నది శ్రీనివాసుడే అని భావించి తన కీర్తనలతో కొండలలో నెలకొన్న కోనేటిరాయుని స్వరాభిషేకం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.జననంఎందరో మహనీయులు జన్మించిన వైశాఖమాసంలోనే శ్రీ అన్నమాచార్యులు కూడా జన్మించాడు. అన్నమయ్య మే 9, 1408 వ సంవత్సరంలో కడప జిల్లా మండలంలోని తాళ్లపాకలో జన్మించారు.



**అదృశ్య తేజస్సు ప్రసాదించిన దివ్య ఖడ్గం**

శ్రీనివాసుని భక్తులైన నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో తీవ్ర వ్యధకు గురయ్యారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. తమకు సంతానం ప్రసాదించమని ఆ దంపతులు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమల చేరుకొని స్వామి మందిరంలోకి ప్రవేశించారు. గరుడ స్థంభం వద్ద సాష్టాంగపడి మ్రొక్కారు. ఆ సమయంలో వాళ్లకు ఏదో మైకం కమ్మినట్లైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే ఒక తేజస్సు కనిపించి ధగధగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. ఆ విధంగా వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించాడు. వాళ్లు పరమానందంతో వేంకటపతిని దర్శించి, సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

**అన్నమయ్య జననం**

కొంతకాలానికి లక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖ మాసం పౌర్ణమి రోజు విశాఖ నక్షత్రంలో ఆ పుణ్య దంపతులకు అన్నమయ్య జన్మించాడు. ఆ దంపతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బాల్యంలో అన్నమయ్య మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతి మీద జోల పాడితే నిద్ర పోయేవాడు.

**తిరుమల పయనం**

ఊరికే పాటలు పాడుతూ ఉంటే జీవనం ఎలా సాగుతుందని పెద్దలు మందలించిన మీదట పశువుల కోసం గడ్డి కోయడానికి అడవికి వెళ్లిన అన్నమయ్య జీవితం ఆ రోజు నుంచి గొప్ప మలుపు తిరిగింది. వేంకటనాథుని దర్శనం కోసం తిరుమల వెళ్తున్న యాత్రికుల గుంపుతో కలిసి తిరుమల చేరుకున్నాడు.

**శ్రీవారి దివ్య దర్శనం**

బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్య పాదాలతో, కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

**వివాహం**కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

అన్నమయ్య తిరుమలలో ఉన్నాడని తెలిసి అతని తల్లిదండ్రులు ఇంటికి రమ్మని బ్రతిమాలి తిరిగి తీసుకు వెళ్లారు. తిమ్మక్క, అక్కమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహం చేసుకున్నాడు. తిరిగి తన భార్యలతో కలిసి శ్రీనివాసుని దర్శించినప్పుడు శ్రీవారికి రోజుకొక సంకీర్తన వినిపించాలని నిర్ణయించుకుంటాడు. అప్పటి నుంచి అన్నమయ్య శ్రీవారి మీద పుంఖానుపుంఖాలుగా కీర్తనలు రచించగా, అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు.

**రాజాశ్రయం**

కొంతకాలం అన్నమయ్య సాళ్వ నరసింగరాయలు ఆస్థానంలో రాజును ఆశ్రయించి ఉన్నాడు. కానీ రాజాశ్రయం తనకు సరైనది కాదని తలచిన అన్నమయ్య తిరుమల చేరాడు. తన శేషజీవితాన్ని స్వామి సన్నిధిలో నిత్యారాధనలో, సంకీర్తనా దీక్షలో గడిపాడు. ఈ దశలో బహుశా ఆధ్యాత్మిక సంకీర్తనలు అధికంగా రచించాడు.

**వేంకటేశ్వరునితో ఐక్యం**

95 సంవత్సరాలు జీవించి, వేంకటేశుని సేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న అన్నమయ్య ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు 1503 ఫిబ్రవరి 23 రోజున శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వామిలో ఐక్యమయ్యాడు. ఆ కాలంలో రాగిరేకుల మీద రాసిన తిథుల కారణంగా అన్నమయ్య జనన, మరణ విశేషాలు లోకానికి తెలుస్తున్నాయి. నేటికీ ఏడుకొండలవాడు అన్నమయ్య వంశస్థులు పాడే సుప్రభాతంతో మేల్కొంటాడు. లాలిపాట తో నిద్రపోతాడు. భక్తి మార్గంలో పయనిస్తూ దాదాపు 32 వేల సంకీర్తనలతో శ్రీనివాసునికి స్వరాభిషేకం చేసిన అన్నమయ్య జయంతి ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తారు. ఆ మహనీయుని జన్మదినం రోజు అన్నమయ్య చూపిన భక్తి మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి. ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.



భారత్?లో ఆఫ్-రోడ్ రేసింగ్?పై 'హోండా' ఫోకస్- కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం! ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ ఢ స్కూటర్ ఇండియా (ఎమీ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది. భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎమీ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపారమైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది. ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅఖ రాఅవ మీఘఎవ ఝఎవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్?సైకిల్ రేసింగ్ ఛాంపియన్?షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది. అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీఖీ250= వీశీశీ3-ఒజూపంపిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది. మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!





నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

**గురువారం పరిహారం!**

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

**దక్షిణామూర్తి ఆరాధన**

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

**కొబ్బరి చిప్పలో దీపారాధన**

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

**గోపూజ**

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంవారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

**దత్త పారాయణ**

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

**గురు క్షేత్రాల దర్శనం**

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాథుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

**పిల్లలు మాట వినడం లేదా!**

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరపున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరపున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శుభాలు పొందవచ్చు.

**ఓం శ్రీ గురుభ్యోనమః!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఇన్‌స్టాలో పంత్ ఆసక్తికర పోస్ట్..!



ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి అధికారికంగా స్వాప్ అయిన తర్వాత రిషభ్ పంత్ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్ తనకు వీడ్కోలు పలుకుతూ పెట్టిన పోస్ట్‌ను షేర్ చేస్తూ.. 'థాంక్యూ టీమ్' అని రాసుకొచ్చాడు. రూ. 27 కోట్ల రికార్డు ధరతో లక్నోలో చేరిన పంత్.. కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలం కావడంతో జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగుకు పడిపోయింది. ఈ క్రమంలోనే కుల్‌దీప్ యాదవ్‌తో ట్రేడ్ ద్వారా పంత్ రూ. 12 కోట్ల జీతాన్ని తగ్గించుకుని మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డు క్రియేట్ చేసిన రిషభ్ పంత్.. రెండేళ్ల తర్వాత లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడాడు. ఐపీఎల్ 2025 వేలంలో లక్నో.. రిషభ్ పంత్‌ను రూ. 27 కోట్లకు దక్కించుకుంది. కెప్టెన్‌ను చేసింది. అయితే ఆటగాడిగా, కెప్టెన్‌గా దారుణంగా విఫలమయ్యాడు. దీంతో లక్నో సూపర్ జెయింట్స్.. పంత్‌ను వదిలేసింది. స్వాప్ డీల్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి కుల్‌దీప్ యాదవ్‌ను తెచ్చుకుని.. రిషభ్‌ను ఇచ్చేసింది. అయితే ఇది జరిగిన తర్వాత ఈ వికెట్ కీపర్ ఆసక్తికర పోస్టు పెట్టాడు. స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌తో ట్రేడ్ తర్వాత.. అతడు సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్ వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేస్తూ.. 'థాంక్యూ టీమ్' అని రాసుకొచ్చాడు. దీంతో పంత్‌కు, లక్నో సూపర్ జెయింట్స్‌కు మధ్య బంధం తెరపడినట్లయింది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు లక్నోలో చేరిన అతడు.. ఐపీఎల్ 2026 పూర్తయిన కొన్ని రోజులకే ఆ ఫ్రాంఛైజీని వీడాడు. ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున పంత్.. ఆశించిన మేర రాణించలేకపోయాడు. ఎన్నో అంచనాలతో కొత్త ఫ్రాంఛైజీలో చేరిన అతడు.. అంచనాలను అందుకోలేదు. ఐపీఎల్ 2025లో లక్నో.. ఆరు విజయాలు, ఎనిమిది ఓటములతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది. తర్వాతి సీజన్ మరింత కష్టంగా మారింది. పంత్ నాయకత్వంలోని జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానానికి పరిమితమైంది. ఐపీఎల్ 2025లో పంత్ 14 మ్యాచ్‌లలో 269 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2026లో 312 పరుగులు చేశాడు. ఇందులో ఒకే అర్ధశతకం ఉంది. ఇక తాజా ట్రేడ్ ద్వారా పంత్ జీతంలో భారీ కోత పడింది. అతడు తన ఐపీఎల్ జీతంలో ఏకంగా రూ. 12 కోట్లు తగ్గించుకున్నాడు. రూ. 15 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరిపోయాడు. 2016 నుంచి 2024 మధ్య ఎనిమిది సీజన్ల పాటు తాను ఆడిన ఫ్రాంచైజీతో అతడు మళ్లీ జతకట్టాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి వెళ్లే ముందు పంత్ ఢిల్లీ తరఫున 111 మ్యాచ్‌లు ఆడాడు. అలాగే 2021 నుంచి 2024 వరకు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి, 43 మ్యాచ్‌లలో జట్టును నడిపించాడు.

# కోహ్లీని వెనక్కినెట్టిన శుభ్‌మన్ గిల్..



ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాప్ లేపాడు. అఫ్ఘానిస్థాన్‌తో ఇటీవల ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన గిల్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా మూడు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంకును అందుకున్నాడు. ఈ సిరీస్‌లోని తొలి రెండు వన్డేల్లో శుభ్‌మన్ గిల్ 84, 154 పరుగులతో రాణించిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కంటే అతనికి కేవలం 24 రేటింగ్ పాయింట్స్ ఎక్కువగా ఉన్నాయి. ఈ క్రమంలో శుభ్‌మన్ గిల్.. విరాట్ కోహ్లీని వెనక్కినెట్టాడు. తొడకండరాల గాయంతో అఫ్ఘానిస్థాన్‌తో వన్డే సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి మూడో స్థానానికి పడిపోగా.. రోహిత్ శర్మ నాలుగో స్థానంలోనే కొనసాగుతున్నాడు. టీమిండియా పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ ఏకంగా 21 స్థానాలు దూసుకొచ్చి 43వ ర్యాంకు సాధించగా, శ్రేయస్ అయ్యర్ 14వ స్థానంలో నిలిచాడు. కేఎల్ రాహుల్ రెండు స్థానాలు దిగజారి 11వ స్థానానికి పరిమితమయ్యాడు. బౌలింగ్ విభాగంలోనూ టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ 16 స్థానాలు మెరుగుపరుచుకుని 22వ స్థానాన్ని అందుకోగా.. ప్రసిద్ధ్ కృష్ణ ఏకంగా 34 స్థానాలు ఎగబాకి 58వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో నిలిచాడు. మరోవైపు టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ నెంబర్ 1 బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అగ్రస్థానం కోల్పోయి రెండో స్థానంలో నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో జో రూట్ 14వేల పరుగుల మైలురాయి అందుకున్న సంగతి తెలిసిందే. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఫీట్ సాధించిన ఏకైక బ్యాటర్‌గా జోరూట్ నిలిచాడు. మరోవైపు టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో 11 వికెట్లతో చెలరేగి కివీస్ 253 పరుగుల భారీ విజయం సాధించడంలో మ్యాట్ హెన్రీ కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో హెన్రీ టెస్టుల్లో నంబర్ 1 బౌలర్‌గా అవతరించాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. కివీస్ క్రికెట్ చరిత్రలో జాక్ కౌవీ, రిచర్డ్ హాడ్లీల తర్వాత 36 ఏళ్లకు టెస్టుల్లో నంబర్ వన్ ర్యాంకు సాధించిన మూడో ఫాస్ట్ బౌలర్‌గా 34 ఏళ్ల మ్యాట్ హెన్రీ రికార్డు సాధించాడు.

# ఇంగ్లండ్‌తో సిరీస్‌కు సూర్యవంశీకి నో ఛాన్స్!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 విజయానంతరం తొలి మ్యాచ్ ఆడేందుకు టీమిండియా సిద్ధమైంది. రెండు టీ20ల సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా శుక్రవారం తొలి మ్యాచ్ ఆడనుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా మంగళవారమే ఐర్లాండ్ ఫ్లైట్ ఎక్కింది. ఈ సిరీస్‌తో టీమిండియా ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2027 రోడ్ మ్యాప్ మొదలవ్వనుంది. టీ20 ప్రపంచకప్ 2026 గెలిపించిన సూర్యకుమార్ యాదవ్‌తో పాటు పలువురు ఆటగాళ్లు ఈ సిరీస్‌కు దూరం కాగా.. ఐపీఎల్ స్టార్లకు అవకాశం దక్కింది. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యాలకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించారు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీతో పాటు సూర్యన్ష్ షెడ్గేలు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. శుక్రవారం జరిగే తొలి మ్యాచ్‌తోనే అతను అరంగేట్రం చేస్తాడని అంతా అనుకుంటున్నారు. కానీ టీమిండియా వికెట్ కీపర్ సబా కరీమ్ మాత్రం వైభవ్ సూర్యవంశీ అవసరం ఇప్పుడే టీమిండియాకు లేదని అభిప్రాయపడ్డాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ..ఇంగ్లండ్‌తో సిరీస్ ఆడే తుది జట్టును ప్రకటించిన సబా కరీమ్.. వైభవ్ సూర్యవంశీని విస్మరించాడు. ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యులుగా ఉన్న అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లనే ఓపెనర్లుగా కొనసాగించాడు. ఇషాన్ కిషన్‌ను నెంబర్ 3లోకి తీసుకున్న సబా కరీమ్.. నాలుగో స్థానంలో నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేశాడు. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ఐదో స్థానంలో తీసుకోగా.. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్‌ను ఎంచుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌లను పేసర్లుగా ఎంచుకున్న సబా కరీమ్.. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని తీసుకున్నాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా శివమ్ దూబేకు అవకాశం కల్పించాడు. వైభవ్

# హార్దిక్ పాండ్యాపై కన్నేసిన ఫ్రాంచైజీలు!



ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆ జట్టును వీడటం దాదాపు ఖాయమైంది. హార్దిక్‌ను వదులుకునేందుకు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ కూడా సిద్దంగా ఉంది. ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలోనే హార్దిక్ పాండ్యా తన నిర్ణయాన్ని ఫ్రాంచైజీకి తెలియజేసినట్లు వార్తలు వచ్చాయి. సీనియర్ ఆటగాళ్ల నుంచి సహకారం లేకపోవడం, వరుస పరాజయాలతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన హార్దిక్ పాండ్యా.. జట్టులో కొనసాగడం తన వల్ల కాదని చెప్పాడని పీటీఐ పేర్కొంది. అయితే ట్రేడింగ్ విండో ద్వారా హార్దిక్ పాండ్యాను తీసుకునేందుకు కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో పాటు రాజస్థాన్ రాయల్స్(ఆర్ఆర్) ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్.. ముంబై ఇండియన్స్‌తో సంప్రదింపులు ప్రారంభించినట్లు వార్తలు కూడా వచ్చాయి.వీలైతే క్యాష్ డీల్ లేదా స్వాప్ డీల్ ద్వారా హార్దిక్ పాండ్యాను తీసుకునేందుకు రాజస్థాన్ రాయల్స్ సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యా కోసం యశస్వి జైస్వాల్‌ను ఇచ్చేందుకు కూడా రాజస్థాన్ రాయల్స్ రెడీ అయినట్లు సమాచారం. ముంబై ఇండియన్స్ కూడా యశస్వి జైస్వాల్‌ను తీసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యా జట్టులోకి వస్తే రాజస్థాన్ రాయల్స్ అతనికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ కూడా హార్దిక్ పాండ్యా కోసం పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. క్యాష్ డీల్‌తో పాటు ప్లేయర్ స్వాప్ డీల్‌కు కూడా ఓకే చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే ముంబై ఇండియన్స్‌తో కేకేఆర్ సంప్రదింపులు ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి. అజింక్యా రహానేతో పాటు రింకూ సింగ్‌ను వదులుకునేందుకు కూడా కోల్‌కతా నైట్‌రైడర్స్ సిద్దమైనట్లు పీటీఐ పేర్కొంది. కోల్‌కతా జట్టులోకి వెళ్లినా హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ దక్కనుంది. ఒకవేళ మినీ వేలంలోకి వచ్చిన హార్దిక్ పాండ్యా భారీ ధర పలికే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలోనే ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమైంది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. గతంలో గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్ క్యాష్ డీల్ ద్వారా కొనుగోలు చేసింది. కానీ అతని సారథ్యంలో ముంబై ఘోర పరాజయాలను చవిచూసింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరినా.. ఐపీఎల్ 2024, 2026 సీజన్‌లో దారుణంగా విఫలమైంది.

# టీజీ20 లీగ్‌లో తొలి సెంచరీ బాదిన అమన్ రావు



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'టీజీ20 లీగ్ 2026' టోర్నీలో సరికొత్త రికార్డు నమోదైంది. టోర్నమెంట్‌లో మొట్టమొదటి సెంచరీ నమోదై ప్రేక్షకులను అలరించింది. మెదక్ ఫాల్కన్స్‌తో జరుగుతున్న లీగ్ మ్యాచ్‌లో వరంగల్ వారియర్స్ ఓపెనర్, కెప్టెన్ అమన్ రావు పేరాల సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. కేవలం 32 బంతుల్లోనే అమన్ శతకాన్ని బాదాడు. తద్వారా ఈ సరికొత్త లీగ్ టోర్నీలో సెంచరీ సాధించిన మొట్టమొదటి బ్యాటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కాడు.మ్యాచ్ ఆరంభం నుంచే అమన్ రావు భారీ షాట్లతో విరుచుకుపడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లలోనే రెండు సిక్సర్లు బాదిన అమన్, ఆ తర్వాత కూడా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. ముఖ్యంగా సయ్యద్ ఖాజీ అబ్బాస్ వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో అమన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఆ ఓవర్లో వరుసగా 4, 6, 6, 4, 6, 6 బాది స్టేడియాన్ని హోరెత్తించాడు. ఈ క్రమంలోనే కేవలం 17 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.అర్ధ సెంచరీ తర్వాత కూడా మెదక్ ఫాల్కన్స్ బౌలర్లను అమన్ రావు ఓ ఆట ఆడుకున్నాడు. టీమిండియా స్టార్ ప్లేయర్ తిలక్ వర్మ వేసిన ఏడో ఓవర్లో చివరి మూడు బంతులకు వరుసగా 6, 4, 4 బాదాడు. అనంతరం రవితేజ వేసిన ఎనిమిదో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో విరుచుకుపడ్డాడు. చివరకు సాయి వరుణ్ బౌలింగ్‌లో (9.4 ఓవర్ వద్ద) ఫోర్ బాదడం ద్వారా అమన్ రావు తన అద్భుతమైన సెంచరీ మార్కును అందుకున్నాడు. అమన్



# భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు

ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ 2026 లో సౌతాఫ్రికా చేతిలో ఇండియా 6 వికెట్ల తేడాతో ఓడిపోవడంపై అటు అభిమానులు, ఇటు మాజీ క్రికెటర్లు కూడా నిరాశకు లోనయ్యారు. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగిన ఈ మ్యాచ్ లో ఇండియా ఓటమి పాలవ్వడం తీవ్ర నిరాశ కలిగించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవేళ ఈ మ్యాచ్ లో గెలిచి ఉంటే ఇండియా పాయింట్స్ టేబుల్ లో టాప్ పొజిషన్ కు వెళ్లేదని, కానీ ఇప్పుడు సెమీఫైనల్స్ చేరాలంటే బలమైన ఆస్ట్రేలియాను కచ్చితంగా ఓడించాల్సిన సిట్యుయేషన్ వచ్చింది. ఈ క్రమంలోనే టీమ్ బ్యాటింగ్ ఆర్డర్ లో మార్పులు చేయాలని, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను నంబర్ ఫోర్ పొజిషన్ కు ప్రమోట్ చేస్తే బాగుంటుందని డిమాండ్లు వినిపిస్తున్నాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ లాంటి సీనియర్ బ్యాటర్ నంబర్ ఫైవ్ లాంటి లేట్ పొజిషన్ లో రావడం కరెక్ట్ కాదని నిపుణులు పేర్కొంటున్నారు. "హర్మన్‌ప్రీత్ నంబర్ ఫోర్ లో వస్తే, జెమిమా రోడ్రిగ్స్ నంబర్ ఫైవ్ లో బ్యాటింగ్ చేయాలి. జెమిమా గతంలో నంబర్ ఫైవ్ పొజిషన్ లో చాలా రన్స్ స్కోర్ చేసింది. ఆమె ఐదో స్థానంలో క్రీజులోకి వచ్చేసరికి పిచ్ పై స్పిన్నర్లు బౌలింగ్ చేసే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. స్పిన్ ను ఎదుర్కోవడం జెమిమా మెయిన్ స్ట్రెంత్. స్పిన్నర్లపై తను క్రీజును వాడుకుంటూ అద్భుతమైన స్కూప్స్, స్వీప్ షాట్స్ ఆడగలదు.

# సరికొత్త చరిత్ర సృష్టించిన రొనాల్డో



ఫుట్‌బాల్ క్రీడలో రికార్డుల రారాజు, పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో మరో అరుదైన మైలురాయిని అందుకుని చరిత్ర సృష్టించాడు. 'ఫీఫా వరల్డ్ కప్ 2026' టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం ఉజ్బెకిస్థాన్‌తో జరిగిన గ్రూప్-కె లీగ్ మ్యాచ్‌లో రొనాల్డో అదరగొట్టాడు. ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ సాధించడం ద్వారా ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక వయసులో ఒకే మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఆటగాడిగా రొనాల్డో సరికొత్త ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. వయసు కేవలం అంకె మాత్రమేనని, తనలోని సత్తా ఇంకా తగ్గలేదని ఈ ప్రదర్శనతో ఆయన మరోసారి నిరూపించాడు. అంతేకాకుండా, 40 ఏళ్ల మైలురాయిని దాటిన తర్వాత ఒక ఫీఫా ప్రపంచకప్ మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి ఆటగాడిగా కూడా రొనాల్డో నిలిచాడు. జూన్ 23, 2026 నాటికి రొనాల్డో వయసు 41 సంవత్సరాల 138 రోజులు. హ్యూస్టన్‌లోని ఎన్ఆర్‌జీ స్టేడియంలో కిక్కిరిసిన అభిమానుల మధ్య జరిగిన ఈ పోరులో పోర్చుగల్ తరఫున బరిలోకి దిగిన రొనాల్డో ఆట ప్రారంభమైన 6వ నిమిషంలోనే మొదటి గోల్ చేసి జట్టు ఖాతా తెరిచాడు. ఆ తర్వాత మ్యాచ్‌పై పట్టు బిగిస్తూ 39వ నిమిషంలో వ్యక్తిగత రెండో గోల్ సాధించి జట్టుకు స్పష్టమైన ఆధిక్యాన్ని అందించాడు. ఈ క్రమంలోనే ఆరు వేర్వేరు ఫీఫా ప్రపంచకప్ ఎడిషన్లలో (2006, 2010, 2014, 2018, 2022, 2026) గోల్స్ చేసిన ప్రపంచంలోని ఏకైక ఆటగాడిగా తన పాత రికార్డును తానే తిరిగి రాసుకున్నాడు. రొనాల్డో కంటే కేవలం ఒక్క రోజు ముందు, అంటే జూన్ 22న అర్జెంటీనా స్టార్ ఆటగాడు లయనల్ మెస్సీ ఈ రికార్డును నెలకొల్పడం విశేషం. ఆస్ట్రియాతో జరిగిన గ్రూప్-జె మ్యాచ్‌లో మెస్సీ అద్భుతమైన ఆటతీరుతో రెండు గోల్స్ చేశాడు. ఆ సమయంలో మెస్సీ వయసు 38 సంవత్సరాల 363 రోజులు. అయితే, మెస్సీ సృష్టించిన ఈ సరికొత్త రికార్డు ఆనందం కనీసం 24 గంటలు కూడా గడవక ముందే, రొనాల్డో 41 ఏళ్ల వయసులో ఉజ్బెకిస్థాన్‌పై రెండు గోల్స్ బాది మెస్సీ రికార్డును తిరగరాశాడు. అలాగే, ఉజ్బెకిస్థాన్‌పై చేసిన ఈ రెండు గోల్స్ ద్వారా రొనాల్డో తన దేశం తరఫున మరో ఆల్‌టైమ్ రికార్డును సొంతం చేసుకున్నాడు. ప్రపంచకప్ చరిత్రలో పోర్చుగల్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా ఆయన అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రొనాల్డో ఇప్పటివరకు ఆడిన 24 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో మొత్తం 10 గోల్స్ సాధించాడు. అంతకుముందు పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం యుసేబియో 1966 ప్రపంచకప్ ఒకే ఎడిషన్‌లో 9 గోల్స్ చేసి దశాబ్దాలుగా అగ్రస్థానంలో కొనసాగాడు. తాజా మ్యాచ్‌తో రొనాల్డో ఆ రికార్డును అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో రొనాల్డోకు మరో గోల్ చేసే అవకాశాలు వచ్చినప్పటికీ దురదృష్టవశాత్తు అది సాధ్యపడలేదు.

గురువారం ,
జూన్ 25, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ఒక యూట్యూబర్ తీసిన సినిమాకు భారత్‌లో వసూళ్ల వర్షం!




హాలీవుడ్‌లో ఓ చిన్న హారర్ సినిమా బాక్సాఫీస్ వద్ద పెను సంచలనం సృష్టిస్తోంది. 26 ఏళ్ల కర్రీ బార్కర్ దర్శకత్వం వహించిన 'అబ్సెషన్' చిత్రం భారత్‌లో ఊహించని విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ఇప్పటివరకు మన దేశంలో రూ.79 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, 2026లో అతిపెద్ద హాలీవుడ్ హిట్‌గా నిలిచింది.

కేవలం రూ.7.5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, భారీ అంచనాలతో విడుదలైన 'ప్రాజెక్ట్ హెయిల్ మేరీ' (రూ.75 కోట్లు) వసూళ్లను అధిగమించడం విశేషం. భారత్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన హాలీవుడ్ చిత్రాల జాబితాలో 'అబ్సెషన్' ప్రస్తుతం 28వ స్థానంలో ఉంది. మరో కోటి రూపాయలు వసూలు చేస్తే 'అవెంజర్స్: ఏజ్ ఆఫ్ అల్ట్రాన్' (రూ.80 కోట్లు) రికార్డును కూడా దాటేస్తుంది.

ఒకప్పుడు యూట్యూబర్‌గా ఉండి, దర్శకుడిగా మారిన 26 ఏళ్ల కర్రీ బార్కర్ ఈ విజయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా భారత్‌లో తన సినిమాకు ఈ స్థాయిలో ఆదరణ లభిస్తుందని తాను ఊహించలేదని అన్నారు. ప్రేక్షకులు సినిమాలోని సన్నివేశాలను రీక్రియేట్ చేస్తూ కామెడీ వీడియోలు చేయడం, ఫ్యాన్ ఆర్ట్ గీయడం వంటివి చూసి షాక్‌కు గురయ్యానని తెలిపారు. ఈ విజయం అల్గారిథమ్‌ల కంటే ఫిలిం మేకర్స్‌పై నమ్మకం పెంచడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు బార్కర్ పేర్కొన్నారు. యువ దర్శకులు మంచి కాంట్రాక్టులు, క్రియేటివ్ కంట్రోల్ సాధించుకోవాలని సూచించారు. కాగా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 334 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది.



## చరణ్‌పై మోడీ ప్రశంసలతో పులకించా

### ఎక్స్ వేదికగా చిరంజీవి ఆనందోత్సాహం

మెగాస్టార్ చిరంజీవి తన కుమారుడు రామ్ చరణ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల 'పెద్ది' సినిమాతో సూపర్ హిట్‌ను అందుకుని టాప్ ట్రెండింగ్‌లో ఉన్న రామ్ చరణ్ రిపబ్లిక్ టీవీ నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించారు. దీనిపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ సుమతీ శతక పద్యంతో తన పోస్ట్‌ను ప్రారంభించారు. 'పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడే పుట్టదు, జనులా పుత్రుని గనుగొని పొగడగా, పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ'. అని రాస్తూ కొడుకు పుట్టగానే తండ్రికి నిజమైన సంతోషం కలగదని, సమాజంలో ఆ కొడుకు గొప్పతనాన్ని చూసి జనాలు మెచ్చుకున్నప్పుడే ఆ తండ్రికి నిజమైన ఆనందం కలుగుతుందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమంలో రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని చిరంజీవి తెలిపారు. ఇలాంటి ప్రతిష్టాత్మక వేదికలపై చరణ్‌కు లభిస్తున్న గుర్తింపు, గౌరవం చూస్తుంటే ఒక తండ్రిగా గర్వంగా ఉందన్నారు.

## వారణాసి షూటింగ్‌కు మహేశ్‌బాబు బ్రేక్

### మళ్లీ జూలై1 నుంచి పాల్గొంటారని సమాచారం

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బి జీ గా ఉ న్న



మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వారణాసి' షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1నుంచి మళ్లీ 'వారణాసి' షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన 'రుద్ర' పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో 'మందాకిని' పాత్రలో కనిపించనుంది. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయి విజువల్స్, సాంకేతిక విలువలతో రూపొందుతున్న ఈ సినిమాను పలు భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

--------------

## మీనాక్షి చౌదరి న్యూ ట్రావెల్ వైబ్!

: టాలీవుడ్ లక్కీ బ్యూటీ మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో నిత్యం ట్రెండింగ్‌లో ఉంటారు. తన గ్లామరస్, స్టైలిష్ లుక్స్‌తో యూత్‌ను కట్టిపడేసే ఈ ముద్దుగుమ్మ, తాజాగా తన బిజీ లైఫ్ నుంచి కాస్త బ్రేక్ తీసుకుని నేపాల్ వెళ్లారు. అక్కడ దిగిన బ్యూటిఫుల్ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ.. "నేపాల్ ఎడిషన్ బోలెడన్ని మోమోస్, గుళ్లు, మరియు సరళత్వంలోనే అందం" అంటూ క్యాప్షన్ పెట్టారు. స్టైల్‌తో పాటు ట్రెడిషన్‌ను మిక్స్ చేసిన ఆమె లేటెస్ట్ ట్రావెల్ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. నేపాల్ పురాతన కట్టడాల్లో మీనాక్షి సందడి: నేపాల్‌లోనే అత్యంత పురాతనమైన, పవిత్రమైన బౌద్ధ పుణ్యక్షేత్రం బ్యాక్‌డ్రాప్‌లో మీనాక్షి ఈ ఫోటోలు దిగారు. చుట్టూ దట్టమైన చెట్లు, పొడవైన రాతి మెట్లు, సాంప్రదాయ చిన్న రాతి స్తూపాలు, కలర్‌ఫుల్ బౌద్ధ ప్రార్థన జెండాల మధ్య ఆమె నడుచుకుంటూ వెళ్తున్న విజువల్స్ చాలా పీస్‌ఫుల్‌గా ఉన్నాయి. అక్కడ స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే కళాఖండాల మధ్య మోడ్రన్ ట్రావెల్ వైబ్స్‌తో మీనాక్షి ఎంతో హుందాగా కనిపించారు. ఈ టూర్‌లో మీనాక్షి వేసుకున్న డ్రెస్సింగ్ స్టైల్ ఫ్యాషన్ లవర్స్‌ను బాగా ఆకట్టుకుంటోంది. ఆమె బ్లాక్ క్రాప్ టాప్‌పై, వైట్ షార్ట్-స్లీవ్ షర్టును ష్రగ్‌లా లూజ్‌గా వేసుకున్నారు. దీనికి మ్యాచ్ చేస్తూ కింద రెడ్ అండ్ ఆరెంజ్ కాంబినేషన్‌లో ఉన్న జైపురి స్టైల్ మ్యాక్సీ స్కర్ట్ ధరించారు. ఇక ఈ ట్రెడిషనల్ స్కర్ట్‌తో పాటు తలపై ఒక క్లాసీ హెడ్‌స్కార్ఫ్, స్టైలిష్ రౌండ్ సన్‌గ్లాసెస్ పెట్టుకుని మోడ్రన్ లుక్‌కి కాస్త ట్రెడిషనల్ టచ్ ఇచ్చి అదరగొట్టేశారు.






## 'గాసిప్' సినిమా చూడాల్సిందే

మనం సరదాగా మాట్లాడే మాటలు ఇతరుల జీవితాల్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలియాలంటే మా 'గాసిప్' సినిమా చూడాల్సిందే' అంటున్నారు దర్శకుడు వైభవ్ కౌండిన్య. ఆయన తెరకెక్కించిన ఈ చిత్రంలో రాశీ సింగ్ ప్రధాన పాత్ర పోషించగా.. యతి రేమెళ్ల నిర్మించారు. రవివర్మ, మహేశ్ యడ్లపల్లి, పృథ్వీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 26న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సాయికిరణ్ అడివి ఇటీవల హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వైభవ్ కౌండిన్య మాట్లాడుతూ.. 'మాటకు చాలా శక్తి ఉంది. ఒక మాట మనిషిని నిలబెట్టగలదు. అదే మాట అతడిని కూల్చగలదు. అందుకే ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు బాధ్యత ఉండాలని సందేశాన్నిచ్చే చిత్రమిది. నా జీవితంలో.. నా మిత్రుల జీవితాల్లో జరిగిన కొన్ని నిజ సంఘటనలు దీంట్లో ఉన్నాయి. ఇదొక మంచి భావోద్వేగభరిత ప్రయాణం. కచ్చితంగా అందర్నీ ఆలోచింపజేస్తుంది' అన్నారు. 'ఇది నాకెంతో ప్రత్యేకమైన సినిమా. ఒక చిన్న గాసిప్ ఓ వ్యక్తి జీవితాన్ని ఎలా తలకిందులు చేస్తుందో చూపించే కథ. దీన్ని థియేటర్లలో చూసి ఆదరించాలని కోరుకుంటున్నా' అన్నారు నటి రాశీ సింగ్.

--------------



## శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో ఈత

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఈత' అధికారిక టీజర్ విడుదలైంది. 'ఛావా' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్ పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. 'మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచు కుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను' అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

## మాట్లాడినా..మాట్లాడకున్నా తప్పే..

### ధర్మన్ సినిమా లాంచ్‌లో రజనీకాంత్ ఆవేదన



తనపై జరుగుతున్న ట్రోలింగ్ గురించి అసహనం వ్యక్తం చేశాడు నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్. తాజాగా చెన్నైలో జరిగిన 'ధర్మన్' సినిమా లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, బహిరంగంగా మాట్లాడాలంటే ఇప్పుడు భయంగా ఉందని చెప్పారు. తాను మాట్లాడినా సమస్యే, మౌనంగా ఉన్నా సమస్యే అవుతోందని రజనీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వేదికపైకి మాట్లాడమని పిలిస్తే భయంగా ఉందని, ఎందుకంటే తాను మాట్లాడితే అది తనకు కాకపోయినా మీకు సమస్య అవుతుందని ఆయన అన్నారు. ఒకవేళ మౌనంగా ఉంటే మౌనంగా ఎందుకు ఉన్నాడు అని ఎగతాళి చేస్తారని చెప్పారు. అదే మాట్లాడితే ఇప్పుడు ఎందుకు మాట్లాడాడు, అసలు మాట్లాడకుండా ఉండాల్సింది అని విమర్శిస్తారని తెలిపారు. ఇక చాలా ఏళ్ల తర్వాత తనకు ఒక విషయం అర్థమైందని, మనల్ని ఇష్టపడని వాళ్లకు మనం ఏం చేసినా నచ్చదని, ఇష్టపడేవాళ్లు మనం ఏం చేసినా నచ్చుతుందని అనుకోవడం మూర్ఖత్వమని రజినీ అన్నారు. ప్రతి ఒక్కరూ మనల్ని మెచ్చుకుంటారని ఆశించడం సరికాదని, జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రజినీకాంత్ 'ధర్మన్' చిత్ర షూటింగ్ గురువారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మిస్తుండగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నాడు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు సూపర్‌స్టార్ రజినీకాంత్ బహిరంగంగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై రజినీకాంత్ స్పందించారు. 'ధర్మన్' లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ వివాదానికి తెరదించారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మీడియా అడిగిన ప్రశ్నకు రజినీకాంత్ బదులిస్తూ, తామిద్దరం ఇప్పటికే వ్యక్తిగతంగా మాట్లాడుకున్నామని దీనిపై చర్చలు అవసరం లేదని తెలిపాడు. జూన్ 22న ముఖ్యమంత్రి విజయ్ 52వ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, కమల్ హాసన్, కీర్తి సురేష్, ఖుష్బూ సుందర్, మోహన్‌లాల్, త్రిష సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు బహిరంగంగా శుభాకాంక్షలు తెలిపారు. అయితే విజయ్‌కి రజినీకాంత్ విష్ చేయకపోవడంపై కొందరు ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు. గతంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా రజినీకాంత్ బహిరంగంగా స్పందించకపోవడంతో ట్రోల్‌కి గురికాగా.. మరోసారి ఆయనను టా÷-గ్గ÷ట్ చేశారు నెటిజన్లు. అయితే తాజాగా ఈ వివాదానికి ముగింపు పలికాడు రజనీకాంత్.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com